# విశాల భారతి

31-01-2026

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శనివారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 29


## వనం వైపు వనదేవతలు

మేడారం జాతర మళ్లీ జనారణ్యంగా మారింది
భక్తుల కోలాహలం మిన్నంటుతోంది
జనవరి 28న ప్రారంభమైన ఈ మహోత్సవం



03




## ఇక ప్రచార హోరు..!

**ముస్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది**

పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి
అసలు సిసలు పోరుకు రంగం సిద్ధమైంది
అధికారులు నామినేషన్లను స్వీకరించారు
మొత్తం 7,403 నామినేషన్లు దాఖలయ్యాయి
అభ్యర్థుల భవితవ్యం ఫిబ్రవరి 11న తేలనుంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ నగారా మోగడంతో పట్టణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఉత్కంఠకు తెరదించుతూ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగియడంతో అసలు సిసలు పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా




ఆశావహులు, రాజకీయ ఉద్దండులు భారీ ర్యాలీలతో తరలివచ్చి రిటర్నింగ్ అధికారుల వద్ద తమ పత్రాలను సమర్పించారు. సాయంత్రం నిర్ణీత సమయం ముగిసినప్పటికీ, అప్పటికే క్యూలైన్లలో ఉన్న అభ్యర్థుల నుంచి అధికారులు

మిగతా 3లో..

# బీఆర్ఎస్‌కు సిట్ బూస్ట్..!

**కేసీఆర్ చుట్టూ ఇప్పుడు దర్యాప్తు సంస్థల ఉచ్చు**



రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనంగా మారింది
కార్యకర్తల్లో ఈ నోటీసులు కొత్త జోష్ నింపాయి
కక్షసాధింపు చర్యగా జనాల్లోకి తీసుకెళ్లిన బీఆర్ఎస్
కోల్పోయిన వైభవాన్నితిరిగి పొందాలనే ప్లాన్
కాంగ్రెస్ పాత లెక్కలు సరిచేసే పనిలో పడిందనే టాక్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ పొలిటికల్ గ్రౌండ్‌లో ఇప్పుడు కేవలం స్లోగన్లు మాత్రమే కాదు.. సిట్, సీబీఐ నోటీసుల సైరన్లు కూడా గట్టిగానే మోగుతున్నాయి. నిన్నటి వరకు గులాబీ కోటలో తిరుగులేని రారాజుగా వెలిగిన కేసీఆర్ చుట్టూ ఇప్పుడు దర్యాప్తు సంస్థల ఉచ్చు బిగుస్తుండటం రాష్ట్ర రాజకీయాల్లో ఒక సంచలనం. ప్రగతి భవన్ గోడల మధ్య గుట్టుగా సాగిన వ్యవహారాలు ఇప్పుడు రచ్చకీడ్చుడం చూస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం పాత లెక్కలను సరిచేసే పనిలో పడిందని క్లియర్‌గా అర్థమవుతోంది. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని శాసించిన వ్యక్తిని ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు పిలవడం అనేది కేవలం చట్టపరమైన ప్రక్రియే కాదు.. ముంచుకొస్తున్న ఎన్నికల వేళ ఒక పెద్ద పొలిటికల్ భూకంపంగా విశ్లేషకులు భావిస్తున్నారు. రాజకీయాల్లో 'సెంటిమెంట్' అనే కార్డు ఎప్పుడూ పవర్ ఫుల్ గానే పనిచేస్తుంది. ఇప్పుడు అదే అస్త్రాన్ని బయటకు తీసేందుకు బీఆర్ఎస్ రెడీ అవుతోంది. అధికారం పోయి కాస్త డీలా పడ్డ కార్యకర్తల్లో ఈ నోటీసులు కొత్త జోష్ నింపాయి. 'తెలంగాణ తెచ్చిన నేతనే వేధిస్తారా?' అంటూ గులాబీ దళం సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తోంది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని కక్షసాధింపు చర్యగా జనాల్లోకి తీసుకెళ్లడం ద్వారా, మున్సిపల్ ఎన్నికల టైమ్‌లో కోల్పోయిన వైభవాన్ని సానుభూతి రూపంలో తిరిగి పొందాలని ఆ పార్టీ పక్కా ప్లాన్ చేస్తోంది. ఇన్నాళ్లూ సైలెంట్‌గా ఉన్న పార్టీ ఆఫీసులు ఇప్పుడు నిరసనలతో మళ్లీ హీటెక్కుతున్నాయి.

మిగతా 3లో..

## మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య




- హనుమకొండ జిల్లాలో దారుణం జరిగింది
- మహిళా కానిస్టేబుల్ బలవన్మరణానికి పాల్పడింది
- అందుకు ఇద్దరు యువకుల వేధింపులే కారణం
- గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు
- రాజేందర్ అనే వ్యక్తి మానసికంగా ఇబ్బంది పెట్టేవాడు
- పెళ్లి చేసుకోవాలంటే భారీగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

హనుమకొండ జిల్లాలో ఓ మహిళా కానిస్టేబుల్ బలవన్మరణం చెందడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. విధి నిర్వహణలో చురుగ్గా ఉంటూ అందరితో కలివిడిగా ఉండే ఓ యువ పోలీస్ అధికారిణి, ఇద్దరు యువకుల వేధింపులు తట్టుకోలేక తనువు చాలించడం విషాదకరం. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లోని ఏఆర్ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అనిత,

మిగతా 2లో..



## క్లైమాక్స్‌లో దానం వ్యవహారం

- ఎమ్మెల్యేల అనర్హత వేటు రసవత్తర మలుపు
- పిటిషన్‌పై శుక్రవారం స్పీకర్ చాంబర్‌లో విచారణ
- స్పీకర్ నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ
- విచారణ ఫిబ్రవరి మూడవ వారానికి వాయిదా
- దానం నాగేందర్ స్పీకర్‌కు అఫిడవిట్ సమర్పించారు
- బీఆర్ఎస్ సభ్యుడిగానే కొనసాగుతున్నానని వెల్లడి



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం ఎమ్మెల్యేల అనర్హత వేటు అంశం ఒక రసవత్తర మలుపుగా మారింది. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు కొందరు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని పట్టుబడుతున్న తరుణంలో, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకునే నిర్ణయం కోసం రాజకీయ వర్గాలన్నీ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. గత కొంతకాలంగా సాగుతున్న ఈ వ్యవహారం శుక్రవారం

మిగతా 2లో..

## చుక్క నీరు పోనివ్వం

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ధ్వజమెత్తారు**

మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు
రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమయ్యాయి
జల దోపిడీ మాత్రం యథేచ్ఛగా సాగుతోంది
నీటి హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైంది
ఏపీ ప్రయోజనాలకు అనుకూలంగా నిర్ణయాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ సమాజం దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న నీటి ప్రయోజనాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పొరుగు రాష్ట్రానికి ధారాదత్తం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమన్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా కృష్ణ, గోదావరి జలాల పంపిణీ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు రాష్ట్ర భవిష్యత్తుకు గొడ్డలిపెట్టులా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేర్లు మారుస్తున్నా, జల దోపిడీ మాత్రం యథేచ్ఛగా సాగుతోందని ఆయన విమర్శించారు. నీటి హక్కులను కాపాడటంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టిన హరీశ్ రావు, ప్రస్తుత పరిణామాలను చూస్తుంటే దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లుగా ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల నుంచి నల్లమల సాగర్ వరకు జరుగుతున్న అక్రమ నీటి తరలింపుపై ప్రభుత్వం మౌనం వహించడం వెనుక పెను కుట్ర దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఒకవైపు రాష్ట్ర ప్రయోజనాల గురించి మాట్లాడుతూనే, మరోవైపు దొంగచాటుగా ఏపీ ప్రయోజనాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకోవడం తెలంగాణ ప్రజలకు చేస్తున్న తీరని ద్రోహమని ఆయన స్పష్టం చేశారు.

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మధ్య ఉన్న సాన్నిహిత్యంపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేస్తూ విమర్శనాస్త్రాలు సంధించారు. "కత్తి చంద్రబాబు చేతిలో ఉంటే, పొడిచేది మాత్రం రేవంత్ రెడ్డి" అంటూ ఆయన అభివర్ణించారు. బనకచర్ల విషయంలో జరగబోయే కీలక సమావేశాలకు హాజరుకాబోమని చెప్పి, మళ్లీ గుట్టుచప్పుడు కాకుండా అధికారులు వెళ్లడం వెనుక ఉన్న మర్మమేంటని నిలదీశారు. తెలంగాణను ఎండబెట్టి, పొరుగు రాష్ట్రానికి లబ్ధి చేకూర్చడమే ఈ ప్రభుత్వ లక్ష్యమా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

ఢిల్లీలో కేంద్రం నిర్వహిస్తున్న భేటీపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేవలం ఆంధ్రప్రదేశ్ ఒత్తిడికి తలొగ్గే కేంద్రం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిందని, దీనివల్ల తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ఇలాంటి ప్రయత్నాలను గట్టిగా అడ్డుకున్నామని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకర్ణుడిలా మొద్దునిద్ర పోతోందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర హక్కుల కోసం పోరాడాల్సిన సమయంలో ప్రభుత్వం చేతులెత్తేయడం అత్యంత దురదృష్టకరమని ఆయన అన్నారు. తెలంగాణ బృందానికి ఆదిత్య నాథ్ దాస్‌ను ప్రతినిధిగా పంపడంపై హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవడంలో

మిగతా 2లో..

## కేసీఆర్‌కు మరోసారి సిట్ నోటీసులు

- సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ ఉదంతం
- ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది
- కేసీఆర్‌కు సిట్ గట్టి షాక్ ఇచ్చింది
- ఈ పరిణామం ఉత్కంఠను రేపుతోంది
- వేదిక విషయంలో కఠినంగా సిట్ అధికారులు
- నందినగర్ నివాసంలోనే విచారణ జరుపుతామని వెల్లడి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ ఉదంతం ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావుకు ప్రత్యేక విచారణ బృందం గట్టి షాక్ ఇచ్చింది. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన ఈ పరిణామం రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠను రేపుతోంది. గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా ఫోన్లను ట్యాప్ చేశారనే ఆరోపణలపై సిట్ తన దర్యాప్తును కేసీఆర్ గడప వరకు తీసుకువెళ్లింది. విచారణ వేదిక విషయంలో సిట్ అధికారులు




అత్యంత కఠినంగా వ్యవహరించడం ఇక్కడ గమనార్హం. కేసీఆర్ ప్రస్తుతం గజ్వేల్ పరిధిలోని తన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో ఉంటున్నప్పటికీ, అధికారులు మాత్రం అక్కడికి వచ్చేందుకు ససేమిరా అన్నారు. సీఆర్‌పీసీ సెక్షన్ 160 ప్రకారం 65 ఏళ్లు దాటిన వ్యక్తులను పోలీస్ స్టేషన్‌కు పిలవకుండా

మిగతా 2లో..

## బీఆర్ఎస్ చెప్పేవన్నీ అబద్ధాలే

- నీటి వాటాల అంశంపై ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- నీటి విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదన్నారు
- ఏపీ ప్రాజెక్టులకు అనుమతులు లేవని వెల్లడించారు
- ప్రాజెక్టుల గురించి కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారు
- ప్రీ-ఫీజబిలిటీ రిపోర్ట్‌కు అనుమతి ఇవ్వలేదని కేంద్రం స్పష్టం
- బీఆర్ఎస్ అవాస్తవాలను వల్లిస్తున్నారని ధ్వజమెత్తారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో, ముఖ్యంగా నీటి వాటాల అంశంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అత్యంత ధీమాగా ప్రకటించారు. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన పోలవరంబనకచర్ల లేదా నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవని ఆయన కుండబద్దలు కొట్టారు. ఈ విషయంలో అటు కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్, ఇటు సెంట్రల్ వాటర్ కమిషన్ ఛైర్మన్ సైతం రాతపూర్వక



మిగతా 2లో..

GENERAL news
WWW.VISHALABHARATI.COM
విశాల భారతి

# క్లైమాక్స్‌లో దానం వ్యవహారం



**మొదటిపేజీ తరువాయి**

నాటి పరిణామాలతో మరోసారి వార్తల్లో నిలిచింది. ఇరు పక్షాల వాదనలు విన్న స్పీకర్, తదుపరి విచారణను ఫిబ్రవరి మూడవ వారానికి వాయిదా వేయడంతో ఈ ఉత్కంఠ మరికొన్ని రోజులు కొనసాగనుంది.

ముఖ్యంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చుట్టూ తిరుగుతున్న ఈ అనర్హత పిటిషన్ విచారణ ఒక టెలివిజన్ సీరియల్ మాదిరిగా సాగుతోంది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారంటూ ఆ పార్టీ నేత పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం ఉదయం స్పీకర్ చాంబర్‌లో విచారణ ప్రారంభమైంది. పదిన్నర గంటల సమయంలో ప్రారంభమైన ఈ విచారణకు దానం నాగేందర్ తన తరఫు న్యాయవాదులతో కలిసి హాజరయ్యారు. తాము సమర్పించిన ఆధారాలు స్పష్టంగా ఉన్నాయని, వెంటనే అనర్హత వేటు వేయాలని ఫిర్యాదుదారులు గట్టిగా కోరారు.

విచారణ సందర్భంగా దానం నాగేందర్ స్పీకర్‌కు సమర్పించిన అఫిడవిట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తాను ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీ సభ్యుడిగానే కొనసాగుతున్నానని, ఏనాడూ ఆ పార్టీకి రాజీనామా చేయలేదని ఆయన అందులో పేర్కొన్నారు. గతేడాది మార్చిలో తాను కాంగ్రెస్ పార్టీ సమావేశానికి వెళ్ళింది కేవలం వ్యక్తిగత హోదాలోనేనని, అది పార్టీ ఫిరాయింపు కిందికి రాదని దానం సమర్థించుకున్నారు. ఒక ప్రజాప్రతినిధిగా వేరే పార్టీ కార్యక్రమాలకు హాజరైనంత మాత్రాన సభ్యత్వం రద్దు కాదని ఆయన తరఫు న్యాయవాదులు స్పీకర్ దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా దానం నాగేందర్‌పై ఇదే తరహా ఫిర్యాదు చేశారు. అయితే ఆయన విచారణకు వ్యక్తిగతంగా హాజరు కాకుండా తన తరఫు న్యాయవాదులను స్పీకర్ వద్దకు పంపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సందడి నెలకొన్న నేపథ్యంలో, తాను ఎన్నికల పనుల్లో బిజీగా ఉన్నానని మహేశ్వర్ రెడ్డి విన్నవించారు. క్రాస్ ఎగ్జామినేషన్ కోసం తాను స్వయంగా రావాల్సి ఉన్నందున, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు తనకు సమయం కావాలని ఆయన స్పీకర్‌ను కోరడం గమనార్హం.

బీజేపీ ఎమ్మెల్యే విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, విచారణను ఫిబ్రవరి 17 లేదా 18కి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 20 వరకు గడువు కావాలని ఏలేటి కోరినప్పటికీ, స్పీకర్ మాత్రం 18వ తేదీనే విచారణ చేపడతామని స్పష్టం చేశారు. దీంతో దానం నాగేందర్ అనర్హత అంశంపై మరో పదిహేను రోజుల పాటు ఎటువంటి నిర్ణయం వెలువడే అవకాశం లేదని స్పష్టమవుతోంది. అధికార పక్షం ఈ వ్యవహారాన్ని వీలైనంత కాలం సాగదీసే ప్రయత్నం చేస్తోందని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తున్నారు. నిజానికి గత ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వెళ్ళడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ క్రమంలోనే రాజ్యాంగ నియమ నిబంధనల ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ అధిష్టానం న్యాయ పోరాటం చేస్తోంది. హైకోర్టు సైతం ఈ వ్యవహారంలో ఒక నిర్ణీత కాలవ్యవధిలోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గతంలో సూచించింది. అయితే టెక్నికల్ అంశాలను సాకుగా చూపుతూ ఈ ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటంతో రాజకీయ విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దానం నాగేందర్ ఇస్తున్న వివరణలు ఆసక్తికరంగా ఉన్నాయి. తాము పార్టీ మారలేదని, కేవలం ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నామని చెబుతున్న ఎమ్మెల్యేల వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు. దానం నాగేందర్ కాంగ్రెస్ కండువా కప్పుకున్న దృశ్యాలను, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న ఫొటోలను ఆధారాలుగా సమర్పించినప్పటికీ, సాంకేతిక కారణాలతో విచారణ వాయిదా పడుతుండటం రాజకీయ వ్యూహాల్లో భాగమని భావిస్తున్నారు. ఈ పరిణామాలు అధికార కాంగ్రెస్‌కు కొంత ఊరటనిచ్చినా, ప్రతిపక్షాలకు మాత్రం ఆగ్రహం కలిగిస్తున్నాయి.

మున్సిపల్ ఎన్నికల వేళ ఈ ఎమ్మెల్యేల అనర్హత అంశం ప్రచారాస్త్రంగా మారే అవకాశం ఉంది. ఒకవైపు ప్రజా క్షేత్రంలో ఓట్లు అడగాల్సిన నేతలు, మరోవైపు కోర్టులు మరియు స్పీకర్ విచారణల చుట్టూ తిరగాల్సి రావడం రాజకీయ ఒత్తిడిని పెంచుతోంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఇప్పుడు అందరి దృష్టి ఉంది. ఆయన నిష్పక్షపాతంగా వ్యవహరించి సత్వరమే నిర్ణయం తీసుకోవాలని రాజ్యాంగ నిపుణులు సూచిస్తున్నారు. లేనిపక్షంలో ఈ వ్యవహారం మరింత జటిలమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

తెలంగాణలో ఫిరాయింపుల పర్వం కొత్తేమీ కాకపోయినా, ఈసారి న్యాయస్థానాల జోక్యం ఎక్కువగా ఉండటంతో ఫలితం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. ఒకవేళ స్పీకర్ అనర్హత వేటు వేస్తే ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమవుతాయి. లేదంటే ఈ వ్యవహారం సుప్రీం కోర్టు వరకు వెళ్ళే అవకాశం ఉంది. ప్రస్తుతం దానం నాగేందర్ ఇచ్చిన అఫిడవిట్ ద్వారా ఈ కేసు కొత్త మలుపు తీసుకున్నట్లయింది. ఆయన రాజీనామా చేయలేదన్న వాదనను స్పీకర్ ఎలా పరిగణిస్తారనేది వేచి చూడాలి. మొత్తానికి తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారం ఒక క్లైమాక్స్ లేని సినిమాను తలపిస్తోంది. వచ్చే నెల 18న జరగబోయే విచారణలోనైనా ఒక స్పష్టత వస్తుందా లేదా అన్నది సందేహంగానే ఉంది. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడే నాటికి ఈ వివాదం ఏ తీరానికి చేరుతుందోనన్న ఉత్కంఠ సామాన్య ప్రజల్లోనూ నెలకొంది. రాష్ట్ర రాజకీయాల్లో కీలకమైన ఈ నిర్ణయం భవిష్యత్తులో పార్టీల వ్యూహాలను, ఎమ్మెల్యేల భవితవ్యాన్ని మార్చేసే అవకాశం ఉంది.

## 19వ వార్డులో విస్తృత ప్రచారంతో పాకలపాటి లక్ష్మి




- బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ(ఎం) అభ్యర్థి ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్–సీపీఐ(ఎం) ఐక్యతతో ప్రజల్లోకి అభ్యర్థి
- ఇంటింటి ప్రచారంతో సమస్యలపై ప్రత్యక్ష అవగాహన
- మౌలిక వసతులు
- పేదల సంక్షేమమే ప్రధాన అజెండా

**సత్తుపల్లి, విశాలభారతి:** సత్తుపల్లి మున్సిపాలిటీ 19వ వార్డు కౌన్సిలర్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి పాకలపాటి లక్ష్మి శుక్రవారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాకలపాటి లక్ష్మి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం పోరాడుతానని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, రహదారుల అభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని స్పష్టం చేశారు. పేదల సంక్షేమం, సామాన్య ప్రజల హక్కుల రక్షణే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బీఆర్ఎస్-సీపీఐ(ఎం) ఐక్యతతో ప్రజలకు న్యాయం చేసే పాలన అందిస్తామని, ప్రజా సమస్యలపై రాజీ లేకుండా పోరాటం కొనసాగిస్తామని లక్ష్మి తెలిపారు. ప్రజల నుంచి లభిస్తున్న స్పందన, ఆదరణ తన విజయానికి నిదర్శనమని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అమరవారపు కృష్ణారావు, చింతనిప్పు బాబురావు, శ్రావణ్, కంచర్ల నాగేశ్వరావు, నాగార్జున వెంకటాచారి, వెంకటేశ్వరావు, రాఘవేంద్రరావు, కొత్తపల్లి నరసరావు పాల్గొన్నారు. అలాగే సీపీఐ(ఎం) నాయకులు మొరంపొడి పాండురంగారావు, సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, రావుల రాజబాబు, జాజిరి శ్రీనివాస్, పాకలపాటి మల్లికార్జున్, పాకలపాటి శ్రీనివాసరావు, రమేష్, భాస్కర్, పాకలపాటి ఝాన్సీ, సునీత తదితరులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

# చుక్క నీరు పోనివ్వం

**మొదటిపేజీ తరువాయి**



కీలక పాత్ర పోషించిన వ్యక్తి, ఇప్పుడు మన రాష్ట్రం తరఫున ఎలా వాదనలు వినిపిస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో సమర్థులైన అధికారులు లేరా అని నిలదీస్తూ, ఇదంతా చంద్రబాబు కనుసన్నల్లోనే జరుగుతోందని అనుమానం వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన వ్యక్తులను కాకుండా, ఇతర రాష్ట్రాలకు కొమ్ము కాసే వారికి బాధ్యతలు అప్పగించడం వెనుక ఉన్న మర్మమేంటని ఆయన నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని కూడా హరీశ్ రావు ఈ సందర్భంగా ఎండగట్టారు. సోషియో ఎకనామిక్ సర్వే రిపోర్టులో కాళేశ్వరం ప్రాజెక్టును కేంద్రమే ప్రశంసించిందని గుర్తు చేసిన ఆయన, రాష్ట్ర బీజేపీ నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు మాత్రం అర్థం లేని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్రం ఒకవైపు ప్రాజెక్టును మెచ్చుకుంటూనే, మరోవైపు నిధులు ఇవ్వకుండా వివక్ష చూపుతోందని ధ్వజమెత్తారు. స్థానిక బీజేపీ నేతలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలోని ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టి రైతాంగానికి అందించామని, కానీ నేడు రేవంత్ రెడ్డి పుణ్యమా అని ఆ నీరంతా ఏపీకి జారిపోతోందని హరీశ్ రావు ఆరోపించారు. పాలమూరురంగారెడ్డి వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగ ప్రయోజనాలను పణంగా పెడితే చూస్తూ ఊరుకోబోమని, అవసరమైతే మరో ఉధృత పోరాటానికి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల పొట్ట కొట్టే ఏ నిర్ణయాన్నైనా బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని స్పష్టం చేశారు.

మేడిగడ్డ బ్యారేజీ రిపేర్ల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని హరీశ్ రావు విమర్శించారు. చిన్న సమస్యలను భూతద్దంలో చూపిస్తూ రైతులకు సాగునీరు అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం సాకులు చెప్పడం మానేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వచ్చే సీజన్‌లో రైతులకు నీరు అందకపోతే దానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. రాజకీయ పంతాల కోసం రైతుల జీవితాలతో ఆటలాడవద్దని ఆయన సూచించారు.

ఢిల్లీలో జరగబోయే సమావేశాన్ని తెలంగాణ ప్రభుత్వం తక్షణమే బహిష్కరించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తే, ప్రజల పక్షాన నిలబడి నిలదీస్తామని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్ర హక్కులను పణంగా పెట్టే ఏ నిర్ణయాన్నైనా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

చివరగా, తెలంగాణ సమాజం మేల్కోవాల్సిన సమయం వచ్చిందని హరీశ్ రావు పిలుపునిచ్చారు. నీటి వాటాల విషయంలో నేడు రాజీ పడితే భావి తరాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైతే అసెంబ్లీ లోపల, బయట పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన ప్రకటించారు. తెలంగాణ గొంతుకను ఢిల్లీలో వినిపించడంలో రేవంత్ రెడ్డి సర్కార్ వైఫల్యాన్ని ఎండగడుతూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# కేసీఆర్‌కు మరోసారి సిట్ నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**




నివాసంలోనే విచారించాలనే నిబంధన ఉన్న మాట వాస్తవమే. అయితే, భద్రతా కారణాలు, దర్యాప్తు సౌలభ్యం దృష్ట్యా హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలోనే విచారణ జరుపుతామని అధికారులు ఖరాకండిగా చెప్పారు. ఫామ్‌హౌస్ నగరం నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతాయని సిట్ భావిస్తోంది. మరోవైపు కేసీఆర్ తరఫు న్యాయవాదులు మరియు వర్గీయులు సిట్ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఒక వ్యక్తి చట్టబద్ధంగా ఎక్కడ నివసిస్తే అక్కడికే వచ్చి విచారించాలనేది ప్రాథమిక సూత్రమని, ఎర్రవల్లి ఫామ్‌హౌస్ కూడా ఆయన అధికారిక నివాసమేనని వారు వాదిస్తున్నారు. కావాలనే దూరం నెపంతో నగరానికి పిలవడం వెనుక రాజకీయ కారణాలు ఉండొచ్చని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ, సిట్ మాత్రం తన నిర్ణయం మార్చుకోలేదు. నందినగర్ ఇంటినే విచారణ కేంద్రంగా ఎంచుకోవాలని స్పష్టం చేస్తూ తదుపరి చర్యలకు సిద్ధమైంది.

మున్సిపల్ ఎన్నికల సాకుతో విచారణను వాయిదా వేయాలన్న కేసీఆర్ అభ్యర్థనను కూడా సిట్ తిరస్కరించింది. ఫిబ్రవరి 14 వరకు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగుతుందని, అంతవరకు వేచి చూడటం వల్ల కేసు తీవ్రత తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల తర్వాత అంటే దాదాపు రెండు వారాల సమయం దొరుకుతుందని కేసీఆర్ భావించినా, సిట్ మాత్రం ఒక్క రోజు కూడా వృథా చేయకూడదని నిర్ణయించుకుంది. విచారణలో జాప్యం జరిగితే సాక్ష్యాధారాల సేకరణలో ఆటంకాలు ఎదురవుతాయని ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోందని సమాచారం.

ఈ కేసులో ఇప్పటివరకు జరిగిన పరిణామాలు గమనిస్తే, అరెస్టయిన పోలీసు ఉన్నతాధికారులు ఇచ్చిన వాంగ్మూలాలే కేసీఆర్‌కు ఉచ్చుగా మారినట్లు తెలుస్తోంది. ఇప్పటికే జైలులో ఉన్న అధికారులు ఈ ఆపరేషన్ వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనే దానిపై కీలక సమాచారాన్ని సిట్ ముందు ఉంచినట్లు భోగట్టా. కేవలం అధికారుల స్థాయిలో ఇంత భారీ ట్యాపింగ్ జరగడం అసాధ్యమని, దీని వెనుక అత్యున్నత స్థాయి రాజకీయ ఆదేశాలు ఉన్నాయని సిట్ ప్రాథమికంగా నిర్ధారించింది. అందుకే నేరుగా కేసీఆర్‌ను ప్రశ్నించడం ద్వారా ఈ కుట్రలోని లోతుపాతులను బయటకు తీయాలని చూస్తున్నారు.

గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారవేత్తలతో పాటు సొంత పార్టీలోని అసమ్మతి నేతలు, చివరికి న్యాయమూర్తుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారనేది ప్రధాన అభియోగం. ఈ డేటాను రాజకీయ ప్రయోజనాల కోసం ఎలా వినియోగించారు? అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిధుల తరలింపును పట్టుకోవడానికి ఈ సమాచారాన్ని వాడారా? అన్న కోణంలో అధికారులు ప్రశ్నల జాబితాను సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలోనే కేసీఆర్ నుంచి వచ్చే సమాధానాలు ఈ కేసు భవిష్యత్తును నిర్ణయించనున్నాయి. ఇది కేవలం ఫోన్ ట్యాపింగ్ మాత్రమే కాకుండా, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించిన అతిపెద్ద స్కామ్‌గా సిట్ పరిగణిస్తోంది.

ఆదివారం మధ్యాహ్నం జరగబోయే ఈ విచారణపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక మాజీ ముఖ్యమంత్రిని పోలీసు ఉన్నతాధికారుల బృందం నేరుగా ఆయన నివాసంలోనే ప్రశ్నించబోతుండటం చర్చనీయాంశమైంది. ఒకవేళ కేసీఆర్ ఇచ్చే సమాధానాలు సంతృప్తికరంగా లేకపోతే సిట్ తదుపరి ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకుంటుందనేది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. ఇప్పటికే కేసులో ఏ1, ఏ2 నిందితులుగా ఉన్న అధికారుల వాంగ్మూలాలు కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఉన్నట్లు లీకులు అందుతున్నాయి.

విచారణ సమయంలో నందినగర్ పరిసరాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేయాలని పోలీసులు నిర్ణయించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో ముందస్తుగా ఆంక్షలు విధించే యోచనలో ఉన్నారు. ఎర్రవల్లి నుంచి కేసీఆర్ నందినగర్ చేరుకుంటారా లేదా మరేదైనా న్యాయపరమైన చిక్కులను తెరపైకి తెస్తారా అనేది చూడాలి.

# మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**మొదటిపేజీ తరువాయి**




తన జీవితంలో ఎదురైన మానసిక సంఘర్షణను భరించలేక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనతో ఆమె స్వగ్రామమైన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీత్యాతండాలో విషాద ఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే, అనితకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలానికి చెందిన రాజేందర్ అనే యువకుడు దూరపు బంధువు. ఈ పరిచయం కాస్తా గత నాలుగేళ్లుగా అనితను పెళ్లి చేసుకుంటాననే ప్రతిపాదన వరకు వెళ్ళింది. అయితే అది కేవలం ఇష్టంతో కూడిన ప్రతిపాదనగా కాకుండా, క్రమంగా వేధింపులకు దారి తీసింది. విధి నిర్వహణలో ఉన్న సమయంలో కూడా రాజేందర్ ఆమెను మానసికంగా ఇబ్బంది పెట్టేవాడు. ముఖ్యంగా డ్యూటీలో ఉన్నప్పుడు వీడియో కాల్స్ చేయాలని ఒత్తిడి చేయడం, ఇతర వ్యక్తులతో మాట్లాడకూడదని ఆంక్షలు విధించడం వంటి చర్యలతో ఆమెను ఉక్కిరిబిక్కిరి చేశాడు. రాజేందర్ ప్రవర్తన మితిమీరడంతో అనిత ఈ విషయాన్ని తన తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. పెద్దలు రాజేందర్‌ను పిలిచి మందలించినప్పటికీ అతని ధోరణిలో మార్పు రాలేదు. తమ కుమార్తెను అతనికి ఇచ్చి పెళ్లి చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేసినా, అతను మాత్రం పట్టువదలలేదు. నిరంతరం నిఘా ఉంచుతూ ఆమె స్వేచ్ఛకు భంగం కలిగించేలా ప్రవర్తించేవాడు. ఇదిలా ఉండగా, అనిత తన క్లాస్‌మేట్ అయిన జబ్బార్‌లాల్‌తో సన్నిహితంగా ఉండటం, అతడినే వివాహం చేసుకోవాలని భావించడం రాజేందర్‌కు ఆగ్రహాన్ని కలిగించింది. అనిత నిర్ణయం తెలుసుకున్న రాజేందర్, ఆమెపై పగ పెంచుకున్నాడు. ఎలాగైనా ఆమె జీవితాన్ని అస్తవ్యస్తం చేయాలనే ఉద్దేశంతో జబ్బార్‌లాల్‌కు ఫోన్ చేసి ఆమె వ్యక్తిత్వంపై అసత్య ప్రచారాలు చేశాడు. రాజేందర్ మాటలను నమ్మిన జబ్బార్‌లాల్ సైతం అనితను అనుమానించడం మొదలుపెట్టాడు. పెళ్లి చేసుకోవాలంటే భారీగా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కొత్త రకమైన వేధింపులకు తెరలేపాడు. దీంతో అనిత అటు ఇష్టపడిన వ్యక్తి నుంచి, ఇటు బంధువు నుంచి తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చింది.

రెండు వైపుల నుంచి వస్తున్న వేధింపులతో అనిత తీవ్రమైన మానసిక వేదనకు గురయ్యారు. రక్షణ కల్పించాల్సిన పోలీసు విభాగంలో ఉండి కూడా, తన వ్యక్తిగత జీవితంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకోలేక దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే ఈ నెల 27న రాజేందర్‌కు ఫోన్ చేసి, తన మరణానికి మీ ఇద్దరే కారణమని, తన జీవితాన్ని నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఆ సమయంలో కూడా రాజేందర్ ఆమె మాటలను తేలికగా తీసుకుని ఎగతాళి చేయడం ఆమెను మరింత కృంగదీసింది. మనుషులపై నమ్మకం కోల్పోయిన అనిత, తన నివాసం వద్దే గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆమె ప్రాణాలను కాపాడటానికి శతవిధాల ప్రయత్నించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆమె కన్నుమూశారు. విధి నిర్వహణలో ఎంతో భవిష్యత్తు ఉన్న ఓ యువతి ఇలా అర్ధాంతరంగా తనువు చాలించడం సహచర పోలీసులను కూడా కన్నీరు పెట్టించింది.

ఈ విషాద ఘటనపై అనిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాజేందర్, జబ్బార్‌లాల్ చేసిన వేధింపులే తమ బిడ్డ ప్రాణం తీశాయని వారు వాపోయారు. ప్రేమ పేరుతో ఒకరు, పెళ్లి పేరుతో మరొకరు ఆమెను మానసిక క్షోభకు గురి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. ప్రస్తుతం పోలీసులు నిందితుల కాల్ డేటాను, అనిత చివరిసారిగా మాట్లాడిన రికార్డింగులను సేకరిస్తున్నారు. నిందితుల వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయనే కోణంలో విచారణ సాగుతోంది. ఒక మహిళా కానిస్టేబుల్‌కే ఇలాంటి పరిస్థితి ఎదురవ్వడం సమాజంలో మహిళల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. ఆత్మీయులుగా ఉండాల్సిన వారే కాలయములైతే ఎవరిని నమ్మాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని స్థానికులు చర్చించుకుంటున్నారు. తెలంగాణ పోలీసు శాఖ ఈ ఘటనను తీవ్రంగా పరిగణించింది. తన శాఖలో పనిచేస్తున్న ఉద్యోగినికి జరిగిన అన్యాయంపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. అనిత మృతితో ఆమె తల్లిదండ్రులు పుట్టెడు దుఃఖంలో మునిగిపోయారు. తమ కూతురు ఒక ఉన్నతమైన ఆశయంతో పోలీసు ఉద్యోగంలో చేరిందని, కానీ ఇలాంటి కిరాతకుల వల్ల మధ్యలోనే వెళ్ళిపోయిందని ఆవేదన చెందుతున్నారు. ఈ ఉదంతం డిజిటల్ యుగంలో జరుగుతున్న వేధింపులకు ఒక అద్దం పడుతోంది. వీడియో కాల్స్, ఫోన్ ద్వారా బెదిరింపులు ఒక మనిషి ప్రాణాన్ని తీసే వరకు వెళ్తాయని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పూర్తి నివేదిక అందిన తర్వాత మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, పోలీసు శాఖ అండగా నిలవాలని అందరూ కోరుకుంటున్నారు.

# బీఆర్ఎస్ చెప్పేవన్నీ అబద్ధాలే

**మొదటిపేజీ తరువాయి**

వివరణ ఇచ్చారని ఆయన వెల్లడించారు. అనుమతులు లేని ప్రాజెక్టుల గురించి కావాలనే దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో లేనిపోని భయాందోళనలు సృష్టిస్తున్నారని ఆయన విపక్షాలపై మండిపడ్డారు. ఢిల్లీ వేదికగా జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో తెలంగాణ గళాన్ని బలంగా వినిపించామని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కనీసం ప్రీఫీజిబిలిటీ రిపోర్ట్‌కు కూడా అనుమతి ఇవ్వలేదని కేంద్రం స్పష్టం చేయడం గమనార్హం. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ నేతలు అవాస్తవాలను వల్లిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని, వాస్తవాలను గ్రహించాలని ఆయన హితవు పలికారు. రాష్ట్ర హక్కులను కాపాడటంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

నల్లమల సాగర్ ప్రాజెక్టును ఎజెండాలో చేర్చడానికి తెలంగాణ ప్రభుత్వం ఏమాత్రం అంగీకరించలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కేవలం అంతర్రాష్ట్ర జల వివాదాలను పరిష్కరించుకోవడానికే తాము మొగ్గు చూపామని, ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగే ఏ నిర్ణయానికీ తాము తలొగ్గబోమని చెప్పారు. సీడబ్ల్యూసీ ఛైర్మన్ సమక్షంలోనే ఈ ప్రాజెక్టు అక్రమమని తేలిపోయిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ప్రతి చుక్క నీటిని కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని ఆయన పునరుద్ఘాటించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీటిపారుదల రంగం పూర్తిగా కుదేలైందని మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సుమారు రూ. 1.8 లక్షల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరాకు కూడా కొత్తగా నీరు అందించలేకపోయారని ఆయన ఆరోపించారు. పాలమూరురంగారెడ్డి, సీతారామ వంటి కీలక ప్రాజెక్టులను గాలికొదిలేసి, కేవలం కమిషన్ల కోసమే ప్రాజెక్టుల రీడిజైనింగ్ చేపట్టారని ఆయన ధ్వజమెత్తారు. భారీ వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టులు నేడు నిరుపయోగంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలను ఆయన ఎండగట్టారు. వేల కోట్ల అప్పులు తెచ్చి కట్టిన మేడిగడ్డ బ్యారేజీ నేడు కూలిపోయే స్థితికి చేరడం ఆ పార్టీ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, ఎస్ఎల్బీసీ టన్నెల్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేశారని మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖను కేవలం దోపిడీకి కేంద్రంగా మార్చుకున్నారని, ప్రజల సొమ్మును వృథా చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో సమర్పించిన ఆర్థిక సర్వే గణాంకాలను ప్రస్తావిస్తూ, కాళేశ్వరం ద్వారా కొత్తగా లక్ష ఎకరాల ఆయకట్టు కూడా రాలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి వాదించారు. భారీ ప్రచార ఆర్భాటం తప్ప క్షేత్రస్థాయిలో రైతులకు జరిగిన మేలు శూన్యమని ఆయన పేర్కొన్నారు. కేవలం అంకెలను తారుమారు చేస్తూ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. వాస్తవాలు ఇలా ఉంటే ఇప్పుడు తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలుగుతోందని గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే సాగునీటి రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్లలో గత పదేళ్ల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు సరఫరా చేశామని ఆయన గర్వంగా చెప్పారు. రికార్డు స్థాయిలో వరి సాగు జరగడం తమ పాలనా దక్షతకు నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి వరి సాగు రాష్ట్రంగా నిలిపింది తమ ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖలో గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులు, బదిలీలు మరియు నియామకాలను తాము పూర్తి చేశామని మంత్రి వివరించారు. శాఖను ప్రక్షాళన చేసి అధికారుల్లో మనోధైర్యాన్ని నింపామని చెప్పారు. ఆదిత్యా నాథ్ దాస్ వంటి అనుభవజ్ఞులైన అధికారుల సలహాలతో ముందుకు సాగుతున్నామని, శాస్త్రీయ దృక్పథంతో నీటి హక్కుల పోరాటం చేస్తున్నామని ఆయన తెలిపారు. పారదర్శకమైన పాలన అందిస్తూ రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన వెల్లడించారు.

బీఆర్ఎస్ నేతలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా కేవలం రాజకీయ ఉనికి కోసం విమర్శలు చేయడం తగదని సూచించారు. తాము అధికారంలో ఉన్నంత కాలం తెలంగాణ ప్రయోజనాలకు గండి పడదని, చట్టపరంగా, నైతికంగా తెలంగాణ నీటి వాటాను సాధించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజల మద్దతు అవసరమని ఆయన కోరారు. తెలంగాణ రైతాంగం నీటి కోసం ఇబ్బంది పడకుండా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పెండింగ్ ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని, నిధుల కొరత లేకుండా చూస్తామని చెప్పారు. రాజకీయాల కంటే రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని భావించే తమ ప్రభుత్వం, ప్రతి అడుగులోనూ జాగ్రత్తగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పడే ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా తమ ప్రణాళికలు ఉన్నాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## బీఆర్ఎస్ నాయకులు నిరసన

**విశాలభారతి, కరకగూడెం:** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మం టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు పోగు వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా అధ్యక్షులు సిద్ది సునిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం వద్ద సిట్ నోటీసులు తగులబెట్ట టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి సిట్ నోటీస్ ఇవ్వడం కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పరాకాష్ట కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వటం పట్ల ఆగ్రహించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కరకగూడెం మండల బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్ లు కొమరం సత్యనారాయణ, వట్టం సందీప్, ఉప సర్పంచ్ బుడగం రాము, ఊకె రామనాథం, పోలేబోయిన నర్సింహారావు, పాయం నర్సింహారావు, ఎల్లు రామకృష్ణ రెడ్డి, గుమ్మడివెల్లి ప్రసాద్, కట్టుకోజ్వల వేణు, రావుల కనకయ్య, చందా వసంతరావు, గొగ్గలి శ్రీను, యల్లగొండ శ్రీను, దాసరి సాంబయ్య, అజ్జు, నాలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇక ప్రచార హోరు..!

**మొదటిపేజీ తరువాయి**

నామినేషన్లను స్వీకరించారు. ఈ కీలక ఘట్టం పూర్తి కావడంతో రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎన్నికల వాతావరణం పతాక స్థాయికి చేరుకుంది. నామినేషన్ల దాఖలు చివరి రోజైన గురువారం అభ్యర్థుల తాకిడి అసాధారణంగా కనిపించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7,403 నామినేషన్లు దాఖలైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. మొత్తం 2,996 వార్డులు మరియు డివిజన్ల కోసం ఈ స్థాయిలో దరఖాస్తులు రావడం రాజకీయ చైతన్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. ప్రజల తీర్పు కోసం వేచి చూస్తున్న 116 మున్సిపాలిటీలు మరియు 7 మున్సిపల్ కార్పొరేషన్లలో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమయ్యారు.

ఎన్నికల తదుపరి కార్యాచరణపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం ఉదయం నుంచే ప్రారంభం కానుంది. పత్రాల్లో సాంకేతిక లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు ఉంటే వాటిని తిరస్కరించే అవకాశం ఉంటుంది. అయితే, ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవిస్తూ, నామినేషన్ తిరస్కరణకు గురైన అభ్యర్థులకు తమ వాదన వినిపించుకునేందుకు ఎస్ఈసీ అప్పీల్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఫిబ్రవరి 1న అప్పీళ్లు స్వీకరించి, ఫిబ్రవరి 2న వాటిపై తుది నిర్ణయం వెలువరించనున్నారు.

రాజకీయ వ్యూహప్రతివ్యూహాలకు వేదికయ్యే ఉపసంహరణ ప్రక్రియ ఫిబ్రవరి 3న జరగనుంది. ఆ రోజే పోటీలో నిలిచే తుది అభ్యర్థుల జాబితాను రిటర్నింగ్ అధికారులు అధికారికంగా ప్రకటించనున్నారు. దీంతో ఏ వార్డులో ఎవరి మధ్య ప్రధాన పోటీ నెలకొందనే అంశంపై పూర్తి స్పష్టత రానుంది. అసంతృప్త నేతలను బుజ్జగించడం, బరిలో ఉన్న స్వతంత్రులను విరమించుకోవాలని కోరడం వంటి చర్యలతో పార్టీల అగ్రనేతలు బిజీగా మారనున్నారు. ఈ గడువు ముగియగానే ప్రచార హోరు మరింత ఉధృతం కావడం ఖాయంగా కనిపిస్తోంది.




పట్టణ పాలనలో తమ ముద్ర వేయాలని తహతహలాడుతున్న అభ్యర్థుల భవితవ్యం ఫిబ్రవరి 11న తేలనుంది. ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ నిర్వహించేందుకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్న అనంతరం, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. ఈ ఫలితాలు కేవలం పట్టణ అభివృద్ధిని మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ సమీకరణాలను కూడా ప్రభావితం చేస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అందుకే ఈ ఎన్నికలను వచ్చే సాధారణ ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా రాజకీయ వర్గాలు అభివర్ణిస్తున్నాయి.

ఈ ఎన్నికల్లో ఓటర్ల గణాంకాలు అత్యంత ఆసక్తికరంగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 52,43,023 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో మహిళా ఓటర్ల ప్రాబల్యం స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తం ఓటర్లలో 26,80,014 మంది మహిళలు ఉండగా, పురుషులు 25,62,369 మంది ఉన్నారు. అలాగే 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు తమ నమోదు చేసుకున్నారు. పట్టణ ప్రాంతాల్లో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య అధికంగా ఉండటం రాజకీయ పార్టీల ప్రచార సరళిని మార్చేలా చేస్తోంది. మహిళా ఓటు బ్యాంకును ఆకట్టుకునేందుకు పార్టీలు ప్రత్యేక మేనిఫెస్టోలను రూపొందిస్తున్నాయి.

నియోజకవర్గాల వారీగా ఓటర్ల విస్తృతిని పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆదిలాబాద్ మున్సిపాలిటీ రాష్ట్రంలోనే అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లతో అగ్రస్థానంలో నిలిచింది. దీనికి భిన్నంగా అమరచింత మున్సిపాలిటీలో కేవలం 9,147 మంది ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఈ వ్యత్యాసం పట్టణాల విస్తీర్ణం, జనసాంద్రతలో ఉన్న భారీ తేడాను ప్రతిబింబిస్తోంది. చిన్న మున్సిపాలిటీల్లో గెలుపోటములు కొన్ని వందల ఓట్లతోనే తేలిపోయే అవకాశం ఉండటంతో అక్కడ ప్రతి ఓటు అత్యంత కీలకంగా మారింది. పట్టణ ఓటరు నాడి పట్టుకోవడం ఎప్పుడూ సవాలుతో కూడుకున్న వ్యవహారమే. మౌలిక సదుపాయాలు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల వంటి స్థానిక సమస్యలే ఈ ఎన్నికల్లో ప్రధాన అజెండాగా మారనున్నాయి. పార్టీల సిద్ధాంతాల కంటే అభ్యర్థి వ్యక్తిత్వం, అందుబాటులో ఉండే గుణం ఓటర్లను ఎక్కువగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. యువ ఓటర్లు మరియు విద్యావంతుల శాతం ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా వినూత్న ప్రచారానికి తెరలేపుతున్నారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు భద్రత, సీసీటీవీ నిఘా వంటి ఏర్పాట్లు చేస్తోంది. ధన, మద్య ప్రవాహాన్ని అడ్డుకునేందుకు తనిఖీలను ముమ్మరం చేసింది. అభ్యర్థులు ఎన్నికల వ్యయ నియమాలను పాటించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగడమే లక్ష్యంగా పోలీసు విభాగం కూడా క్షేత్రస్థాయిలో అప్రమత్తమైంది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ముగిసే వరకు రాష్ట్రంలో రాజకీయ వేడి తగ్గదు. వార్డుల వారీగా స్థానిక నేతలు పాదయాత్రలు, ఇంటింటి ప్రచారాలతో హోరెత్తిస్తున్నారు. అధికార పార్టీ తన అభివృద్ధి మంత్రాన్ని పఠిస్తుండగా, విపక్షాలు వైఫల్యాలను ఎండగడుతున్నాయి. ఈ పోరులో ప్రజలు ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఫిబ్రవరి 13న తేలనుంది. అప్పటి వరకు రాష్ట్ర రాజకీయాలు ఈ మున్సిపల్ పోరు చుట్టూనే తిరగనున్నాయి.

# బీఆర్ఎస్‌కు సిట్ బూస్ట్..!

**మొదటిపేజీ తరువాయి**

మరోవైపు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఫుల్ కాన్ఫిడెంట్‌గా కనిపిస్తోంది. కేవలం మాటలకే పరిమితం కాకుండా, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలను సాక్ష్యాలతో సహా బయటపెడతామని ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నట్లు బిల్డప్ ఇస్తోంది. కానీ ఇది కత్తిమీద సాము లాంటిదే అని చెప్పక తప్పదు. ఒకవేళ విచారణలో సరైన ఆధారాలు చూపలేకపోతే, ఆ ఎఫెక్ట్ ప్రభుత్వంపైనే పడే ఛాన్స్ ఉంది. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కనబెట్టి కేవలం విచారణల పేరుతో టైమ్ పాస్ చేస్తున్నారన్న విపక్షాల విమర్శలను తట్టుకోవడం కాంగ్రెస్‌కు ఇప్పుడు పెద్ద పరీక్షగా మారింది.

ఇటీవల ముగిసిన పంచాయతీ ఎన్నికల రిజల్ట్స్ చూస్తుంటే తెలంగాణ పల్లెల్లో సీన్ మారుతున్నట్లు కనిపిస్తోంది. గ్రామాల్లో బీఆర్ఎస్ పునాదులు అనుకున్నంత ఈజీగా కదలలేదని క్లియర్‌గా అర్థమవుతోంది. ఇప్పుడు కేసీఆర్ లాంటి హేమాహేమీని విచారణకు పిలవడం గ్రామీణ ఓటర్లలో రకరకాల చర్చలకు దారితీస్తోంది. రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన వ్యక్తిని ఇలా దోషిగా నిలబెట్టడం కరెక్టేనా అనే చర్చ సామాన్య జనం మధ్య సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ నోటీసుల ఎఫెక్ట్ గ్రామీణ ఓటర్ల మనోభావాలపై ఏ మేరకు పడుతుందోనన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

మున్సిపల్ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో పట్టణ ఓటర్ల నాడిని పట్టుకోవడం రెండు పార్టీలకూ చాలా ముఖ్యం. నగరాల్లో చదువుకున్న వారు, మిడిల్ క్లాస్ ఫ్యామిలీస్ ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలను తమ ప్రైవసీకి భంగంగా భావిస్తారు. దీన్ని అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ మైలేజ్ పొందాలని చూస్తుంటే, బీఆర్ఎస్ మాత్రం దీన్ని అస్తిత్వ సమస్యగా మార్చుతోంది. కేసీఆర్‌ను టార్గెట్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అనే స్లోగన్‌తో పట్టణాల్లో కూడా పట్టు పెంచుకోవాలని గులాబీ పార్టీ



రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుంటోంది. పొలిటికల్ అనలిస్టుల అంచనా ప్రకారం, కేసీఆర్ లాంటి చాణక్యుడు తనపై వచ్చే విమర్శలను ఎలా అవకాశాలుగా మార్చుకోవాలో తెలిసిన నేత. గతంలో ఎన్నో ఆపదలను తనకు అనుకూలంగా మార్చుకున్న చరిత్ర ఆయనకు ఉంది. ఇప్పుడు కూడా ఈ సిట్ విచారణను తన రాజకీయ పునరుజ్జీవనానికి ఒక మెట్టుగా వాడుకునే ఛాన్స్ ఉంది. ఒకవేళ విచారణలో ఆధారాలు పక్కాగా లేకపోతే, ఈ నోటీసులు రివర్స్ అయ్యే ప్రమాదం ఉంది. అందుకే ప్రభుత్వం అడుగులు వేసేటప్పుడు చాలా జాగ్రత్తగా, ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటు కాంగ్రెస్ పార్టీలో కూడా ఇంటర్నల్‌గా పెద్ద చర్చే జరుగుతోంది. ఒక వర్గం నేతలు కేసీఆర్‌ను నేరుగా ఢీకొట్టడం వల్ల లాభం ఉంటుందని ఫీలవుతుంటే, సీనియర్లు మాత్రం దీనివల్ల రాబోయే ఎన్నికల్లో సానుభూతి పవనాలు వీస్తాయేమోనని టెన్షన్ పడుతున్నారు. కేవలం విచారణలకే పరిమితం కాకుండా ప్రజలకు ఇచ్చిన ప్రామిస్‌లపై కూడా ఫోకస్ పెట్టాలని వారు హింట్ ఇస్తున్నారు. ఏదేమైనా సిట్ విచారణ పారదర్శకంగా సాగకపోతే మాత్రం ప్రజల్లోకి రాంగ్ సిగ్నల్స్ వెళ్లే ముప్పు పొంచి ఉంది. కేటీఆర్ లాంటి యంగ్ లీడర్స్ ఇప్పటికే అటాకింగ్ మోడ్‌లోకి వెళ్లారు. సోషల్ మీడియాలో సర్కార్‌ను ఇరుకున పెడుతున్నారు.

హామీల అమలులో ఫెయిల్యూర్స్ ను కప్పిపుచ్చుకోవడానికే ఈ 'డైవర్షన్ పాలిటిక్స్' అని వారు చేస్తున్న విమర్శలు జనాల్లోకి బలంగా వెళ్తున్నాయి. కేసీఆర్ స్వయంగా ప్రజల ముందుకు వచ్చి తన వాయిస్ వినిపిస్తే, తెలంగాణ రాజకీయాల్లో సీన్ మొత్తం మారిపోవడం ఖాయం. ఆ ఒక్క పిలుపుతో పార్టీ కేడర్ అంతా ఒక్కటై మళ్లీ పాత రోజులను గుర్తుకు తెచ్చే అవకాశం ఉంది. తెలంగాణ సొసైటీ ప్రస్తుతం ఒక వింతైన సిట్యుయేషన్‌లో ఉంది. ఒకవైపు డెవలప్‌మెంట్ కావాలని కోరుకుంటూనే, మరోవైపు జరుగుతున్న ఈ పొలిటికల్ వార్‌ని నిశితంగా అబ్జర్వ్ చేస్తోంది. అభివృద్ధి ఆకాంక్షలకు, రాజకీయ ప్రతీకారాలకు మధ్య సాగుతున్న ఈ పోరులో విన్నర్ ఎవరనేది చూడాలి. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దగ్గర ఉన్న అసలు వెపన్స్ ఏంటి? అవి కేసీఆర్‌ను ఏ మేరకు ఇబ్బంది పెడతాయి? అనేది రాబోయే కొద్ది రోజుల్లో తేలిపోనుంది. మొత్తానికి, మున్సిపల్ ఎన్నికల వేళ ఈ ఫోన్ ట్యాపింగ్ నోటీసులు ఒక 'గేమ్ ఛేంజర్'గా మారడం పక్కా. ఒకరిని దెబ్బకొట్టాలని వేసిన ప్లాన్, ఇంకొకరికి బలంగా మారుతుందా లేక ఇద్దరినీ ఇబ్బందుల్లోకి నెడుతుందా అనేది కాలమే చెప్పాలి. తెలంగాణ గడ్డపై ఇప్పుడు సాగుతున్న ఈ రాజకీయ చదరంగంలో అసలైన విజేత ఎవరో తెలియాలంటే మున్సిపల్ ఎన్నికల రిజల్ట్స్ వరకు వెయిట్ చేయాల్సిందే.

## మణికొండలో పారిశుద్ధ సిబ్బందికి ఉచిత నేత్ర వైద్య శిబిరం




**రాజేంద్రనగర్, విశాలభారతి:** నార్సింగ్ సర్కిల్ పరిధిలోని మణికొండలో సిలికాన్ ల్యాబ్స్ వారి ఆధ్వర్యంలో పారిశుద్ధ సిబ్బందికి ఉచిత నేత్రాలయ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీ టీ. కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అతిథులుగా డా కె.ఎస్. రవి - వైద్య అధికారి, నార్సింగి సర్కిల్, ముకేశ్ చోప్రా - సీనియర్ డైరెక్టర్, సిలికాన్ ల్యాబ్స్, ఎన్. వెంకటేష్ సీనియర్ డైరెక్టర్, సిలికాన్ ల్యాబ్స్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే సిలికాన్ ల్యాబ్స్ ఉద్యోగులు మరియు అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు వాలంటీర్లుగా పాల్గొని శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించారు.

## సత్తుపల్లి 12వ వార్డులో అభివృద్ధి బాటలో నాగలక్ష్మి నూతన్

- ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారాలే లక్ష్యం
- నిరుద్యోగ యువతకు ఉపాధిపై ప్రత్యేక దృష్టి



**సత్తుపల్లి, విశాలభారతి:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపాలిటీ 12వ వార్డు అభ్యర్థిగా సింగపాము నాగలక్ష్మి నూతన్ ప్రజల ముందుకు స్పష్టమైన అభివృద్ధి హామీలతో ముందుకొచ్చారు. వార్డులో నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించి, తాత్కాలిక పరిష్కారాలకు కాకుండా శాశ్వత పరిష్కారాల దిశగా పనిచేయడమే తన లక్ష్యమని ఆమె వెల్లడించారు. నూతన్ వార్డులో తాగునీటి సమస్య, డ్రైనేజీ అవ్యవస్థ, దెబ్బతిన్న రహదారులు, పారిశుధ్య లోపాలు, సరైన వీధి దీపాల లేమి వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని నాగలక్ష్మి నూతన్ తెలిపారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే తన పాలనకు పునాదిగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.ప్రత్యేకంగా నిరుద్యోగ యువత సమస్యను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటానని ఆమె స్పష్టం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా వారి భవిష్యత్తును బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. అదే విధంగా మహిళల సంక్షేమం, భద్రత, ఆర్థిక సాధికారతకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని నాగలక్ష్మి నూతన్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకాన్ని సంపాదించడమే కాదు, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అంకితభావంతో పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. అభ్యర్థి మాటల్లో..."12వ వార్డులోని ప్రతి సమస్యపై నాకు పూర్తి అవగాహన ఉంది. ప్రజల నమ్మకాన్ని వృథా చేయకుండా, ఈ వార్డును ఒక ఉత్తమ, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను. అభివృద్ధి మాటల్లో కాదు, నా పనిలో కనిపిస్తుంది," అని నాగలక్ష్మి నూతన్ అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు మట్టా, దయానంద్ గార్ల ఆశీస్సులు, మార్గదర్శనంతో పాటు పార్టీ శ్రేణుల సంపూర్ణ మద్దతు తనకు ఉందని ఆమె తెలిపారు. పెద్దల ఆశీస్సులు, కార్యకర్తల సహకారం, ప్రజల విశ్వాసంతో 12వ వార్డులో విజయం సాధించడం ఖాయమని నాగలక్ష్మి నూతన్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## సీబీఐటీలో జాతీయ ఇన్నోవేషన్ ఐడియాథాన్ 4.0



**హైదరాబాద్, విశాలభారతి:** చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటి ), హైదరాబాద్‌లోని ప్రముఖ ఆవిష్కరణ విభాగాలు అయిన అటల్ కమ్యూనిటీ ఇన్నోవేషన్ సెంటర్ (ఏసిఐసి-సిబిఐటి ) మరియు ఏఐసిటిఈ ఐడియా ల్యాబ్ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ ఐడియాథాన్ 4.0 అనే రెండు రోజుల జాతీయ స్థాయి ఐడియాథాన్‌ను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ కు అనుగుణంగా స్థిరమైన, సమగ్ర మరియు సమాజ కేంద్రిత ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా రూపొందించబడింది.ఈ కార్యక్రమం ప్రముఖ విద్యావేత్తలు మరియు పరిశ్రమ నాయకుల సమక్షంలో ఘనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ ఎమెరిటస్ డా. రెడ్డన్న ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన సెంటర్ ఫర్ ఎనర్జీ టెక్నాలజీ చీఫ్ అడ్వైజర్, మి అండ్ ఎఐ ఇండియా ఇనిషియేటివ్ జాతీయ కన్వీనర్ అయిన ఎర్. ప్రొఫెసర్ జి. సురేందర్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరయ్యారు. అంతరశాఖల ఆవిష్కరణ, సాంకేతికత ఆధారిత వ్యాపారోత్పత్తి మరియు అకడమిక్ పరిశోధనలను వాస్తవ ప్రపంచ పరిష్కారాలుగా మార్చాల్సిన అవసరాన్ని వారు తమ ప్రసంగాల్లో హైలైట్ చేశారు. ఈ సందర్భంగా సిబిఐటి ప్రిన్సిపాల్ డా. సి.వి. నరసింహులు మాట్లాడుతూ, విద్యా నాణ్యతను ఆవిష్కరణ, వ్యాపారోన్నతి మరియు సామాజిక ప్రాసంగికతతో సమన్వయం చేయడంపై సిబిఐటి ఎప్పటికీ దృష్టి సారిస్తుందని తెలిపారు. ఇన్నోవేషన్ ఐడియాథాన్ 4.0 వంటి కార్యక్రమాలు విద్యార్థులు మరియు ఆవిష్కర్తలకు జాతీయ మరియు గ్లోబల్ సవాళ్లకు పరిష్కారాలు రూపకల్పన చేయడానికి, ప్రోటోటైప్ అభివృద్ధి చేయడానికి మరియు వాటిని విస్తరించడానికి ఒక సక్రమమైన వేదికను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఐడియాథాన్‌కు దేశవ్యాప్తంగా విశేష స్పందన లభించింది. మొత్తం 310 టీమ్స్ నమోదు చేసుకోగా, అందులో 178 టీమ్స్ తెలంగాణ రాష్ట్రానికి వెలుపల నుండి నమోదు కావడం ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో ఉన్న ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తోంది.

# వనం వైపు వనదేవతలు

- మేడారం జాతర మళ్లీ జనారణ్యంగా మారింది
- భక్తుల కోలాహలం మిన్నంటుతోంది
- జనవరి 28న ప్రారంభమైన ఈ మహోత్సవం
- భక్తుల పారవశ్యం మధ్య నేటితో ముగియనుంది
- లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు
- వనదేవతలు అడవిలోకి వెళ్లే కార్యక్రమం జరగనుంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ కుంభమేళాగా, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగగా ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్కసారలమ్మ జాతర మళ్లీ జనారణ్యంగా మారింది. ములుగు జిల్లాలోని దట్టమైన అడవుల మధ్య వనదేవతలు గద్దెలపై కొలువుదీరడంతో భక్తుల కోలాహలం మిన్నంటుతోంది. ఈ ఏడాది జనవరి 28 నుంచి ప్రారంభమైన ఈ మహోత్సవం భక్తుల పారవశ్యం మధ్య కొనసాగుతూ, నేటితో ముగియనుంది. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలివస్తుండటంతో మేడారం పరిసరాలు జనసంద్రమయ్యాయి. అమ్మవార్ల దర్శనం కోసం కిలోమీటర్ల మేర బారులు తీరిన భక్తులు, తమ ఇష్టదైవాలను కళ్లారా చూసుకుని తన్మయత్వం చెందుతున్నారు.జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం వనదేవతల రాకతో మొదలైతే, అంతకంటే భావోద్వేగభరితమైన ఘట్టం వారి వీడ్కోలుతో ముగుస్తుంది. శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వనదేవతలు తిరిగి అడవిలోకి వెళ్లే 'వనప్రవేశం' కార్యక్రమం జరగనుంది. సమ్మక్క తన నివాసమైన చిలకలగుట్టకు, సారలమ్మ కన్నేపల్లికి మళ్లీ పయనమవుతారు. వీరితో పాటు పగిడిద్ద రాజు, గోవిందరాజు కూడా తమ స్థానాలకు తరలివెళ్లడంతో జాతర ముగుస్తుంది. ఈ వీడ్కోలు దృశ్యం చూస్తున్నప్పుడు భక్తుల కళ్లు చెమ



ర్చడం సహజం. మళ్లీ రెండేళ్ల వరకు తమను కాపాడే దేవతలు కళ్లముందు ఉండరన్న భావనతో భక్తులు కన్నీటితో సాగనంపుతారు.

మేడారం జాతర కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, అది గిరిజన సంస్కృతికి నిలువుటద్దం. కోయ తెగకు చెందిన గిరిజనులు తమ సంప్రదాయ డప్పుల వాయిద్యాలు, నృత్యాలతో జాతర ప్రాంగణాన్ని హోరెత్తిస్తారు. భక్తులు పసుపు, ఎరుపు రంగు దుస్తులు ధరించి, మొక్కులు చెల్లించుకోవడం ఇక్కడ ప్రత్యేకత. మహిళలు భక్తితో ఒడిబియ్యం పోసి, తల్లీ మమ్మల్ని చల్లగా చూడంటూ వేడుకుంటారు. గద్దెలపై ఉన్న దేవతలకు బెల్లం (బంగారం) నైవేద్యంగా సమర్పించడం ఇక్కడి ప్రధాన ఆచారం. తమ బరువుకు తూగేంత బెల్లాన్ని అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం భక్తులకు ఒక గొప్ప అనుభూతిని ఇస్తుంది.

జాతరకు వచ్చే ప్రతి భక్తుడు ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానం ఆచరించడం ఒక ఆనవాయితీ. గోదావరికి ఉపనది అయిన ఈ వాగుకు ఒక వీరోచిత చరిత్ర ఉంది. గిరిజనుల హక్కుల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన జంపన్న రక్తం ఈ వాగులో కలిసిందని, అందుకే దీనికి ఆ పేరు వచ్చిందని స్థానికుల నమ్మకం. ఈ పవిత్ర జలాల్లో స్నానం చేయడం వల్ల పాపాలు తొలగిపోతాయని, రోగాలు నయం అవుతాయని భక్తులు విశ్వసిస్తారు. జంపన్నవాగు పరిసరాల్లో ఎటు చూసినా భక్తుల విడిదిలు, వంటావార్పులతో ఒక మినీ నగరం వెలసినట్లుగా కనిపిస్తుంది. ఈ ఏడాది పండుగలన్నీ ముందే రావడంతో మేడారం జాతర కూడా జనవరి ఆఖరులోనే వచ్చేసింది. సాధారణంగా మాఘ మాసంలో పౌర్ణమి ముందు వచ్చే నాలుగు రోజుల పాటు ఈ జాతర జరుగుతుంది. పూజారుల సంఘం ముందే తేదీలను నిర్ణయిస్తుంది. అయితే, 2026లో అధికమాసం (జ్యేష్ఠం) రావడం వల్ల తెలుగు నెలల లెక్కలో మార్పులు సంభవిస్తాయి. ఈ లెక్కన మళ్లీ జరగబోయే 2028 జాతర ఫిబ్రవరి నెల ఆఖరులో వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ అపురూప ఘట్టం కోసం భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తుంటారు. మేడారం జాతర ఆర్థికంగా కూడా ఈ ప్రాంతానికి పెద్ద దన్నుగా నిలుస్తుంది. స్థానిక గిరిజనులకు, చిరు వ్యాపారులకు ఈ జాతర సమయంలో పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వం కూడా ఈ తెలంగాణ కుంభమేళా కోసం భారీ ఏర్పాట్లు చేస్తుంది. ప్రత్యేక బస్సులు, భద్రతా సిబ్బంది, తాగునీరు మరియు పారిశుధ్య సౌకర్యాలను కల్పిస్తుంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ మళ్లింపులు, సీసీ కెమెరాల నిఘా వంటి ముందస్తు చర్యలు చేపడుతుంది. కోట్లాది రూపాయల బడ్జెట్‌తో ప్రతి ఏటా సౌకర్యాలను మెరుగుపరుస్తూ వస్తోంది. భక్తుల విశ్వాసానికి, పట్టుదలకు ఈ జాతర ఒక నిదర్శనం. వేల కిలోమీటర్ల నుంచి కాలినడకన వచ్చే వారు కొందరైతే, ఎడ్లబండ్లపై వారాల తరబడి ప్రయాణించి వచ్చేవారు మరికొందరు. అడవి మార్గాల్లో గుడారాలు వేసుకుని, చలిని సైతం లెక్కచేయకుండా దేవతల ఆశీస్సుల కోసం వేచి ఉండటం ఇక్కడి భక్తికి పరాకాష్ట. కులమతాలకు అతీతంగా, పేద ధనిక భేదం లేకుండా అందరూ ఒక్కటై అమ్మవార్ల గద్దెల ముందు మోకరిల్లుతారు. ఈ ఐక్యత మేడారం జాతరను ప్రపంచంలోనే ఒక విశిష్టమైన గిరిజన పండుగగా నిలబెట్టింది.

1996లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మేడారం జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించింది. అప్పటి నుంచి ఈ జాతర వైభవం అంతర్జాతీయ స్థాయికి చేరింది. ప్రస్తుతం ఈ ఉత్సవానికి యునెస్కో హెరిటేజ్ గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం, సాంస్కృతిక సంస్థలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఈ గుర్తింపు లభిస్తే ప్రపంచ పర్యాటక పటంలో మేడారం పేరు శాశ్వతంగా నిలిచిపోతుంది. గిరిజనుల ఆచార వ్యవహారాలను, వారి వీరోచిత గాథలను భావి తరాలకు అందించడంలో ఇటువంటి గుర్తింపులు ఎంతో తోడ్పడతాయి. వనదేవతల వనప్రవేశంతో గద్దెలు ఖాళీ అయ్యే సమయం అత్యంత భావోద్వేగ భరితంగా ఉంటుంది. తమ ఇంటి ఆడబిడ్డలు అత్తారింటికి వెళ్తున్నట్లుగా స్థానిక ప్రజలు భావిస్తారు. ఆ తల్లి దీవెనలు తమ గ్రామంపై, రాష్ట్రంపై ఉండాలని కోరుకుంటూ వీడ్కోలు పలుకుతారు. దేవతలు అడవిలోకి వెళ్లిన తర్వాత మేడారం గ్రామం మళ్లీ తన ప్రశాంతతలోకి జారుకుంటుంది. కానీ భక్తుల మనసుల్లో మాత్రం ఆ అనుభూతి, ఆ అద్భుత దృశ్యాలు చెరిగిపోని ముద్ర వేస్తాయి. మళ్లీ రెండేళ్ల వరకు ఆ స్మృతులతోనే వారు కాలం గడుపుతారు. మొత్తానికి మేడారం జాతర అనేది ఒక పండుగ మాత్రమే కాదు, అది ఒక సంస్కృతుల సంగమం. ప్రకృతిని దైవంగా ఆరాధించే గిరిజన తత్వాన్ని ఇది చాటి చెబుతుంది. ఈ ఏడాది కూడా విజయవంతంగా ముగుస్తున్న ఈ మహాజాతర భక్తులకు సరికొత్త ఉత్సాహాన్ని, ఆధ్యాత్మిక తృప్తిని అందించింది. సమ్మక్కసారలమ్మల చల్లని చూపుతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, మళ్లీ 2028లో జరగబోయే మహోత్సవం కోసం భక్తులు ఇప్పటి నుంచే నిరీక్షణ ప్రారంభిస్తారు.

# కార్మికుల కష్టాన్ని దోసుకుంటున్న కాంట్రాక్టర్లు

- శ్రమజీవుల వేతనాలపై ఆలోచన పెట్టండి చైర్మన్ సారు
- నేడు ఆక్సిజన్ 18 ప్లాంట్‌కు శంకుస్థాపన
- హాజరుకానున్న ఏఈసి చైర్మన్ అజిత్ కుమార్ మొహంతి

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, విశాలభారతి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలోని మణుగూరు భారజల కర్మాగారం, గౌతమీ నగర్ కాలనీలో కాంట్రాక్టర్ల వద్ద దినసరి కూలీలుగా పనిచేస్తున్న కార్మికుల శ్రమను కాంట్రాక్టర్లు దోసుకుంటున్నారు. స్థానికంగా ఉన్న కొందరు అరకొర అనుభవంతో కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తి భారజల బోర్డు అధికారులు పిలుస్తున్న టెండర్ ధరలకంటే అతి తక్కువ టెండర్ కోడ్ చేస్తూ నష్టాలని తెలిసికూడా టెండర్లను దక్కించుకొని రోజువారి కూలీల నెత్తిన సెటగోపాన్ని పెడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ల వద్ద పనిచేస్తున్న కార్మికులు ఇవ్వాల్సిన జీవో రేట్ల అతి తక్కువ దినసరి వేతనాలిచ్చి ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారు. కార్మికులకు ఇంత నష్టం జరుగుతున్న స్థానిక భారజల కర్మాగార యాజమాన్యం కాంట్రాక్టర్లపై దృష్టి సాధించకుండా తక్కువ



ధరలకే టెండర్లు దక్కించుకున్న వారికి పనులు అప్పగించి శ్రమజీవుల శ్రమను దోచుకునే వారికి కొమ్ము కాస్తున్నారనే ఆరోపణలు తీవ్రంగా వస్తున్నాయి.

**శ్రమజీవుల కష్టంపై దృష్టి పెట్టండి చైర్మన్ సారు**

భారజల కర్మాగారం, గౌతమి నగర్ కాలనీలో కాంట్రాక్టర్ల వద్ద రోజువారి కూలీలుగా పనిచేస్తున్న వారికి కాంట్రాక్టర్లు జీవో రేట్లు ఎందుకు ఇవ్వడం లేదు అన్న అంశంపై అటామిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్ సారు దృష్టిసారించి శ్రమజీవుల కష్టానికి న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు ముక్తకంఠంతో కోరుతున్నారు. ప్లాంటు నిర్మాణం చేపట్టిన దగ్గర నుంచి కొన్ని దశాబ్దాలుగా ఇక్కడ స్థానికులు కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తి నష్టాలకు టెండర్లు వేసుకొని వాటిని దక్కించుకుంటూ జీవో రేట్లు ఇవ్వకుండా కూలీల పొట్ట కొడుతున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెవీ వాటర్ ప్లాంట్ లో కాంట్రాక్టర్లు నిర్వహిస్తున్న పనులు పనులను అలాగే వారి వద్ద పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టర్లు ఏ విధంగా వేతనాలు చెల్లింపులు చేస్తున్నారని పర్యవేక్షణ చేస్తున్న భారజల అధికారుల పనితీరుపై అను శక్తి కమిషన్ చైర్మన్ దృష్టి సారించి వారి వద్ద నుండి సమాచారాన్ని సేకరించి కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులకు న్యాయం చేకూర్చాలని కూలీలు కోరుతున్నారు.

**నేడు ఆక్సిజన్-18 ప్లాంట్ కు శంకుస్థాపన**

మణుగూరు భారజల కర్మాగారంలో రూ. 160 కోట్లతో 100 కిలోల సామర్థ్యంతో నిర్మాణం చేయనున్న ఆక్సిజన్ 18 ప్లాంట్ కు అణుశక్తి కమిషన్ (ఏ ఈ సి) చైర్మన్ అజిత్ కుమార్ మొహంతీ శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు స్థానిక భారజల ఉన్నతాధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

# నిరుపేదలకు సీఎం సహాయనిధి వరం

- **ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, విశాలభారతి:** శంషాబాద్ మండల పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నీరటి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ రోజు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి దాదాపు రూ.6 లక్షల విలువైన చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజల క్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న శాసనసభ్యులు టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.లబ్ధిదారుల వివరాలు: హమిదుల నగర్: గడ్డం మైపాల్ - రూ.33,000, వీరస్వామి కుమారి - రూ.13,000



పాలమాకుల: పి. నరసింహ - రూ.23,000, పి. శకుంతల - రూ.32,000 కటుకూరి నారాయణ - రూ.38,000, వాడత్యా రాందాస్ - రూ.13,500, చిన్న గోల్కొండ: బంగారం రఘుపతి - రూ.60,000, పెద్ద గోల్కొండ: దేశపాగ యాదయ్య - రూ.44,000, నక్క మల్లేష్ - రూ.58,000 బహదూర్ గూడ: కమ్మదనం సుమలత - రూ.60,000 పిల్లని గూడా: దదువాయి కుమార్ - రూ.33,500 పెద్ద షాపూర్ తాండ: సభావత్ లక్ష్మణ్ - రూ.50,000, మల్కారం: నలతి రాణి - రూ.58,000 ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరంలాంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఫైర్ సేఫ్టీ లోపాలపై హైడ్రా అధికారుల కఠిన చర్యలు



**రాజేంద్రనగర్, విశాలభారతి:** ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోవడంతో అధికారుల చర్యలు కఠినమయ్యాయి. ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు లేకుండా నడుస్తున్న క్రోమో బిల్డింగ్ మరియు అను ఫర్నిచర్ భవనాలను హైడ్రా అధికారులు సీజ్ చేశారు. తనిఖీల్లో క్రోమో బిల్డింగ్ మరియు అను ఫర్నిచర్ షాపులలో అవసరమైన ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలు, అలారం సిస్టమ్స్ వంటి కీలక భద్రతా ఏర్పాట్లు లేవని గుర్తించారు. ఇటీవల చోటుచేసుకున్న అగ్నిప్రమాదాల నేపథ్యంలో ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు తెలిపారు. భవన యజమానులు తక్షణమే ఫైర్ సేఫ్టీ నిబంధనలను అమలు చేయాలని, అన్ని లోపాలు సరిదిద్దిన తరువాత మాత్రమే భవనాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హైడ్రా అధికారులు హెచ్చరించారు.

## అదుపు తప్పిన రెడీ మిక్స్ లారీ



**రాజేంద్రనగర్, విశాలభారతి:** కోకాపేట్ నియోపోలీస్ ఔటర్ రింగు రోడ్డుపై శుక్రవారం ఉదయం రెడీ మిక్స్ లారీ బీభత్సం సృష్టించింది. అధిక వేగంతో దూసుకెళ్తున్న లారీ, డీ వైడర్‌ను ఢీ కొట్టి అదుపు తప్పి ఔటర్ రింగు రోడ్డుపై నుంచి కిందకు పడిపోయింది. సర్వీస్ రోడ్డుపై ఆ సమయంలో వాహనాలు లేదా వ్యక్తులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అయితే లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. మితిమీరిన వేగం మరియు నిద్ర మత్తు కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన ధనమ్మ



**తిరుమలగిరి, విశాలభారతి:** ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మున్సిపల్ నాలుగో వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సీనియర్ నాయకురాలు దొంతరబోయిన ధనమ్మ తన అనుచరులతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ రాపాక సోమేష్, యువజన నాయకులు దొంతర బోయిన గణేష్ తో కలిసి నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నాలుగో వ వార్డు నుండి తనను వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. వార్డులో గత ప్రభుత్వంలో పేరుకుపోయిన పెండింగ్ సమస్యలన్నీ తనను గెలిపిస్తే తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## వలిగొండలో సీఎం కప్ క్రీడా సంబరాలు

- **ఘనంగా సీఎం కప్2025 కబడ్డీ పోటీలు**
- **క్రీడలే యువత భవిష్యత్ – ఎంపీడీఓ జలందర్ రెడ్డి**



**వలిగొండ, విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి నియోజకవర్గం, వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాలలో శుక్రవారం సిఎం కప్-2025 క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలందర్ రెడ్డి గారు, మండల తహశీల్దార్ శ్రీ దశరథ నాయక్ గారు, వలిగొండ సర్పంచ్ శ్రీ కుంభం వెంకట పాపి రెడ్డి, మండల విద్యాధికారి భాస్కర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడా శాఖ కార్యదర్శి చండీ , పీటీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మేకకు అరుదైన చికిత్స చేసిన డాక్టర్, పి. పెంటయ్య



**కోదాడ, విశాలభారతి:** పట్టణంలోని రైతు మటన్ సెంటర్ నిర్వాహకులు గత నాలుగు సంవత్సరాలుగా మేకను పెంచుకుంటున్నారు. ఈ మధ్య పిల్లలు పెట్టిన రెండు రోజుల క్రితం గర్భాశం తిరగలపడి గుడ్ల మాయతో సహా బైటకు వచ్చి రక్తం కారుతూ బైటకు వేలాడుతుంది. రక్తం, మట్టి చెత్త పట్టి గర్భాశయం వాడిపోయింది. దానిని గమనించిన యజమాని హుటాహుటిన కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తరలించారు. అసిస్టెంట్ డైరెక్టర్ డా, పి.పెంటయ్య మేకను పరిశీలించి బైటకు వేలాడుతున్న గర్భాశయాన్ని యాంటి సెప్టిక్ ద్రావణంతో శుభ్రపరచి, గర్భాశం చిరిగి పోకుండా జాగ్రత్తగా కడుపులోకి అమర్చి బయటకి రాకుండా కుట్లు వేసి వైద్యం అందించి మేక ప్రాణాలను కాపాడారు. అసిస్టెంట్ డైరెక్టర్ డా,పి.పెంటయ్య మాట్లాడుతూ గర్భాశయం బైటకు రావడం గేదెలు ఆవుల్లో సాధారణం గర్భాశయ కండరాల బలహీనత, కాల్షియం పాస్పరస్ మూలకాల లోపం, హార్మోన్ లు విటమిన్ లోపాల వలన ఇలా జరుగుతుందని తెలిపారు. మేకల్లో ఇలా రావడం అత్యంత అరుదని వారు అన్నారు. చికిత్స అనంతరం మేక చురుకుగా నడుస్తూ ఇంటికి వెళ్ళడంతో యజమాని ఊపిరి పీల్చుకున్నారు. సిబ్బంది చంద్రకళ, కర్ణ పాల్గొన్నారు.

## యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు నామినేషన్



**కోదాడ, విశాలభారతి:** మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మునిసిపల్ ఎన్నికల్లో 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల బరిలోకి దిగారు. గ్రామ పాలనలో తనకున్న అనుభవం, ప్రజాసేవ నేపథ్యం ఆధారంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల ఆశీస్సులు, మద్దతుతోనే తాను ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు తెలిపారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలే తనకు ప్రధాన బలమని ఆమె అన్నారు. 31వ వార్డులో ప్రజల సమస్యలపై స్పష్టమైన అవగాహనతో, పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ, మద్దతుతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానన్న ధీమాను ఆమె వ్యక్తం చేశారు. కాగా నామినేషన్ కు ముందు ఆమె దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బిల్కల్‌లో రైతు అనుమానాస్పద మృతి

- **అక్రమ సంబంధమే కారణమా?**
- **పొలం వద్ద రక్తపు గాయాలతో మృతదేహం**



**మర్పల్లి, విశాలభారతి:** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం బిల్కల్ గ్రామంలో చేరాల నర్సిములు (39) అనుమానాస్పదంగా శుక్రవారం రోజు మృతి చెందడం తీవ్ర సంచలనం కలిగించింది. మృతుడి భార్య చేరాల వసంత (38) పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, తన భర్తను అక్రమ సంబంధం కారణంగా హత్య చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. బిల్కల్ గ్రామానికి చెందిన నర్సిములు, తండ్రి కిష్టయ్య. వ్యవసాయం, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. అయితే, గత కొన్నేళ్లుగా గ్రామానికి చెందిన బ్యాగరి నర్సమ్మ, భర్త, పాపయ్య, తో తన భర్తకు అక్రమ సంబంధం ఉందని భార్య వసంత ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటీవల ఆ మహిళ భర్తను కలవడం తగ్గించడంతో బెదిరింపులు, ఫోన్ కాల్స్ ద్వారా వేధింపులు జరిగాయని ఆరోపించారు. జనవరి 29, ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంట్లోనే ఉన్న నర్సింహం, రాత్రి 7.30 నుంచి 8 గంటల మధ్య జొన్న చేను చూసేందుకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయల్దేరాడు. అనంతరం అతడి ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెతకగా, బిల్కల్ శివారులోని సర్వే నెం.166 లో రక్తపు గాయాలతో నర్సింహులు మృతదేహం కనిపించింద నీ స్థానికుల ద్వారా తెలిసిందని భార్య పేర్కొన్నారు.మృతుడి ముఖం, తల భాగంపై బలమైన దెబ్బల ఉండటంతో హత్య జరిగి ఉండవచ్చన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఈ ఘటనకు బ్యాగరి నర్సమ్మ, పాపయ్యలే కారణమై ఉండవచ్చని భార్య వసంత పోలీసుల కు పిర్యాదు చేశారు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అనుమానితుల పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.ఈ ఘటన గ్రామంలో కలకలం రేపింది.

## సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ కాగడాల ర్యాలీ




- **గాంధీ పేరు తొలగింపుపై కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక**

**సికింద్రాబాద్, విశాలభారతి:** సికింద్రాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నామలగుండు నుంచి సీతాఫలమండి మీదుగా చిలకలగూడ గాంధీ విగ్రహం వరకు ఘనంగా కాగడాల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సచిన్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంచార్జి అదం సంతోష్ కుమార్ అధ్యక్షత వహించారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం దేశ చరిత్రను, విలువలను అవమానించడమే అని సచిన్ తన ప్రసంగంలో తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా సచిన్ మాట్లాడుతూ.. గాంధీజీ పేరు తీసేస్తే పేదల జీవితం మారిపోతుందా? ఇది కేవలం పేరు కాదు,పేదల హక్కు, ఉపాధికి హామీ. గాంధీ పేరు తొలగించిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది" అని అన్నారు. అలాగే బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన 'బీబీ జీ రియం జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఈ చట్టాలు ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాయని తెలిపారు. అదం సంతోష్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం, పేదల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదు అన్నారు. ప్రజల కోసం రోడ్ల మీదికి వచ్చి పోరాడుతుంది అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు త్వరగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి



- **జిల్లా అధ్యక్షులు గుండాగోని జయశంకర్**
- **చిట్యాల టీయుడబ్ల్యూజె( హెచ్-143) నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం**

**చిట్యాల, విశాలభారతి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టియుడబ్ల్యూజె హెచ్ 143 కృషి చేస్తుందని అక్రిడేషన్ కార్డులను జర్నలిస్టులకు త్వరగా ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. చిట్యాలలోని బిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన చిట్యాల మండల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యమానికి ఆయన హాజరైనారు.అధ్యక్షుడిగా రేగొండ వేణుమాధవ్,ప్రధాన కార్యదర్శి గా చెన్నోజు చంద్రశేఖర్,ఉపాధ్యక్షుడిగా అంతటి శ్రీనివాస్ గౌడ్,కోశాధికారిగా బొడిగె విజయ్ కుమార్, కార్యదర్శి మూడ వెంకటాద్రి లచే ప్రమాణ స్వీకారం చేశారు.తదనంతరం జయశంకర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు కూడా వర్తింపజేయాలని,ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇచ్చి కార్పోరేట్ వైద్యం అందేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. జర్నలిస్టుల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి తమ యూనియన్ ప్రత్యేక దృష్టిని సారించి అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి,కార్యదర్శులు మూడ వేణు,చిరబోయిన మల్లేష్,టీఇఎంజెయు అధ్యక్షులు వెంకట్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జానయ్య, నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షులు కొమ్ము యాదగిరి,ప్రధాన కార్యదర్శి శిరసు రమేష్,టీఇఎంజెయు నకిరేకల్ అధ్యక్షులు కొల్లోజు శ్రీకాంత్,బండారు చందు,కారంపూరి మధు,మారగోని శ్రవణ్,సంతోష్,దేశగాని సాయికుమార్,పల్లపు ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ వర్ధంతి వేడుకలు



**పాల్వంచ, విశాలభారతి:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటానమస్) పాల్వంచలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ అధ్యక్షత వహించి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అహింస, సత్యం, సేవ అనే సిద్ధాంతాలతో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిన మహాత్మా గాంధీ జీవితం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని అన్నారు. సమాజంలో శాంతి, సమానత్వం, సామాజిక న్యాయం నెలకొనాలంటే గాంధీజీ ఆలోచనలను నిత్యజీవితంలో అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.అధ్యాపకులు గాంధీజీ స్వదేశీ భావజాలం, గ్రామీణాభివృద్ధి, శుభ్రతపై ఆయన చూపిన దృష్టిని గుర్తుచేసుకుంటూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. జె మాధవి, డి రమేష్ డా. కొండలరావు విజయ ప్రసాద్ పొట్లపు శ్రీనివాసరావు పారెల్లి శ్రీనివాస్ డాక్టర్ పర్వీన్ డాక్టర్ ఎన్ శ్రీదేవి బాబ్జి లీల విమల దీపిక కరీమా డాక్టర్ రమేష్ డాక్టర్ పవన్ ఈ శ్రీను బి రమేష్ హారిక తేజస్విని శివ బి శ్రీను నరేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత జాతిపిత

- **ఘనంగా మహాత్మా గాంధీ 78వ వర్ధంతి**



**విశాలభారతి, కరకగూడెం:** కరకగూడెం గ్రామంలో జాతి పిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా గాంధీ స్మారక కరకగూడెం మేనేజర్ నాగ బండి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జాతి పిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ , సర్పంచ్ పోలేబోయిన సుజాత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అహింసా అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు యావత్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత జాతిపిత మహాత్మా గాంధీ గారని, ఆయన చూపిన శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చని నిరూపించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. భారత స్వాతంత్ర్య పోరాటాన్ని, గాంధీజీని విడదీసి చూడలేం, అలాంటి మహాత్ముడి జీవితం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొంపెల్లి రామలింగం చిట్టి ప్రసాద్ , గొగ్గలి రవి షేక్ రఫీ తిప్పని శ్రీను ప్రజా ప్రతినిదులు, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రముఖులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, గ్రామస్తులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ నామినేషన్ కేంద్రాల పరిశీలన

- **జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఎలక్షన్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్**



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎలక్షన్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ శుక్రవారం పరిశీలించారు.మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంలోని మెథడిస్ట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని వారు సందర్శించి, అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ ద్వారా అభ్యర్థులకు ఎలాంటి సేవలు అందిస్తున్నారో, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎలా కొనసాగుతోందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో చేవెళ్ల ఇన్‌చార్జి ఆర్డీఓ వెంకట్రెడ్డి, తహసీల్దార్ గౌతమ్‌కుమార్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి వేడుక



**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేద్రలోని ట్రినిటీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ గాంధీ గ్లోబల్ చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య పాల్గొని,ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, స్కూల్ స్టాప్ నవ్య,శ్రీదేవి ,సునీత,కొండమ్మ, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మ అనంతరెడ్డి బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు



**వలిగొండ, విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా త్రిశక్తి మాత ఆలయంలో ఘనంగా నిర్వహించిన 12వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిశక్తి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, ప్రజల శ్రేయస్సు, మండల అభివృద్ధి కోసం అమ్మవారిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది.

## 7వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థిగా గగులోత్ శారద నామినేషన్ దాఖలు




**పాల్వంచ, విశాలభారతి:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించడమే ప్రధాన లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు 7వ డివిజెన్ స్వతంత్ర అభ్యర్థి గూగుల్ శారద స్పష్టం చేశారు. నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు ఆమె నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా గూగులోత్ శారద మాట్లాడుతూ.. తనకు ప్రజాసేవపై స్పష్టమైన అవగాహన, అనుభవం ఉందని, ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని జయమ్మ కాలనీ, వనమా కాలనీ, వెంకటేశ్వర హిల్స్ లనీలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పలు కాలనీలు పేదల అభ్యున్నతి, సామాజిక సేవలే లక్ష్యంగా శారద కుటుంబం శుక్రవారం 7వ డివిజన్ నుంచి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధించి,7వ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతానని అందుకు గాను ప్రజలు ఆశీర్వ దించి అవకాశం ఇవ్వాలని శారద ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు విజయవంతంగా ముగింపు



**కొత్తగూడెం, విశాలభారతి:** తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసింది.ఈ ఎన్నికలు పోలింగ్ ఆఫీసర్ లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిర్వహించబడ్డాయి.మొత్తం 326 మంది ఓటర్లు ఉండగా, అందులో సుమారు 288 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, అత్యంత పద్ధతిగా మరియు శాంతియుత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియ సాగింది.పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సక్రమంగా సీల్ చేసి, భద్రతా ఏర్పాట్ల మధ్య బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ కు పంపించడం జరిగింది.ఈ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారికి సీనియర్ న్యాయవాది ఎర్రపాటి కృష్ణ, న్యాయవాదులు ధారావత్ రాధాకృష్ణ మరియు హర్షిత సహకరించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఈ ఎన్నికలు విజయవంతంగా ముగిసినట్లు పోలింగ్ ఆఫీసర్ తెలిపారు.

## స్టార్ చిల్డ్రన్ హై స్కూల్లో ధ్యాన జ్ఞాన అవగాహన కార్యక్రమం



**పాల్వంచ, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో భద్రాద్రి జిల్లా పిరమిడ్ సేవాదళ్ అధ్యక్షులు వై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ధ్యాన జ్ఞాన అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ధ్యాన నిపుణులు భువనగిరి అంజయ్య, భువనగిరి శోభ రాణి మాట్లాడుతూ ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలకు ధ్యానం సమర్ధవంతమైన పరిష్కారమని అన్నారు. విద్యార్థుల మానసిక వికాసం,ఏకాగ్రత, క్రమశిక్షణతో కూడిన జీవన విధానానికి ధ్యానం ఎంతో దోహద పడుతుందని, ఆధునిక విద్యతో పాటు ఆత్మ వికాసం నింపడం లో ధ్యానం కీలక పాత్ర పోషిస్తుంది అని, ప్రతివారు ప్రతి రోజు కొంత సమయం ధ్యానం చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జి. భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ రెడ్డి, ధ్యాన మాస్టర్స్ ఎస్కే సుభాన్ బి, సూరిబాబు, రమేష్, లలిత, స్వప్న పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లిలో బిజెపి అభ్యర్థుల నామినేషన్లు

- ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్
- జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్
- తుప్పత్ ఆనంద్ ఆధ్వర్యంలో 24వ వార్డులో జోరుగా ప్రచారం



**బోడుప్పల్, విశాలభారతి:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ బోడుప్పల్ ఈస్ట్ జోన్ బిజెపి ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్ మూడుచింతలపల్లి మున్సిపాలిటీ 24వ వార్డ్ ఇన్చార్జిగా తన బాధ్యతలను చురుకుగా నిర్వర్తిస్తున్నారు. ఈ సందర్భంగా మూడు చింతలపల్లి లో బిజెపి అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, తుప్పత్ ఆనంద్, ఇతర బిజెపి నేతలు పాల్గొన్నారు. అనంతరం 24వ వార్డులో తుప్పత్ ఆనంద్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నేతలతో కలిసి జోరుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రజల నుండి బిజెపి అభ్యర్థులకు అపూర్వ స్పందన లభిస్తుందని, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలే భారతీయ జనతా పార్టీని గెలిపిస్తాయని తుప్పత్ ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ముగ్గురు దోపిడి దొంగలు అరెస్ట్

- ముఠాగా ఏర్పడి చోరీలు
- చాకచక్యంగా చేదించిన పోలీసులు



**మేడిపల్లి, విశాలభారతి:** మేడిపల్లి పోలీస్ స్టేషన్, బోడుప్పల్ సర్కిల్లో సంక్రాంతి సెలవుల సందర్భంగా పండుగకు ఊరికి వెళ్లిన సమయంలో ఈ నెల 15న వరుస ఇండ్లలో చోరీలు చేసి పరారైన అంతరాష్ట్ర నిందితులను మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేసి కటకటాల పాలు చేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సురేష్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఢిల్లీకి చెందిన మహాదేవ్ ఝా (A1), పవన్ గుప్తా (A2), కాన్పూర్కు చెందిన మంగళ్ సింగ్ (A3) లు బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9 ఇళ్లలో చోరీలకు పాల్పడి 250 గ్రాముల బంగారం, 6 కిలోల వెండి, రూ.2 లక్షల నగదును దోచుకొని పరారైనట్లు తెలిపారు.ముగ్గురు ముఠాగా ఏర్పడి చోరీలకు పాల్పడిన దొంగలు ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా వరుస నేరాలకు పాల్పడుతున్న నిందితులను గుర్తించి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరితో పాటు దొంగ సొత్తు కొనుగోలు చేసిన బీహార్కు చెందిన సీరామ్ సవ్ బీరేంద్ర (A4) ను కూడా ట్రాన్సిట్ వారెంట్పై మేడిపల్లి తీసుకువచ్చి ఇద్దరు నిందితులను రిమాండ్కు తరలించారు. మరో ఇద్దరు నిందితులను బీహార్ నుంచి మేడిపల్లికి తీసుకువస్తున్నట్లు డీసీపీ తెలిపారు. నిందితులు గతంలో నల్గొండ, వరంగల్, జనగాం పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా పలు చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు తెలిపారు. వారి నుంచి నాలుగు మొబైల్ ఫోన్లు, రూ.2,04,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ సిబ్బందిని డీసీపీ సురేష్ కుమార్ అభినందించి రివార్డులు అందించారు. రిమాండ్ అనంతరం కేసుపై మరింత లోతుగా దర్యాప్తు చేపడతామని తెలిపారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు

- త్రిశక్తి క్షేత్రంలో మహా కుంభాభిషేక వైభవం
- 1008 కలశాలతో అమ్మవార్లకు మహాభిషేకం



**వలిగొండ , విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ హరి హర త్రిశక్తి క్షేత్రంలో 12వ వార్షిక కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. మహోత్సవాల్లో భాగంగా 8వ రోజు శుక్రవారం త్రిశక్తి అమ్మవార్లకు 1008 మంది మహిళలతో సహస్ర కలశాలతో మహా శోభాయాత్ర నిర్వహించారు. వలిగొండ రామాలయం నుంచి త్రిశక్తి దేవాలయం వరకు వైభవంగా సాగిన శోభాయాత్రలో మహిళలు తలపై కలశాలు మోసుకుంటూ భక్తిగీతాలు ఆలపిస్తూ దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవార్లకు అంగరంగ వైభవంగా మహాభిషేకం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన త్రిశక్తి దేవాలయ నిర్వాహకులకు, సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా భారతి సిమెంట్ అధికారి రజినీకాంత్ భక్తులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, ఉపసర్పంచ్ మల్లా మాధవి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, చీకటిమల్ల వెంకటేశ్వర్లు, చీకటిమల్ల హరిబాబు, బచ్చు శ్రీనివాస్, దేవనక అంజయ్య, బత్తిని సహదేవ్, బత్తిని లింగయ్య, కొండూరు భాస్కర్, చెరుకు శివయ్య, వేద పండితులు, మహిళా భక్తులు, పోలీస్ సిబ్బంది, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘం, పద్మశాలీ సంఘం నాయకులు, అయ్యప్ప భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల చివరి రోజున మొయినాబాద్‌లో ఉత్కంఠ

- భారీగా తరలివచ్చిన అభ్యర్థులు, కార్యకర్తలు



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజు కావడంతో నామినేషన్ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు భారీ సంఖ్యలో కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి నామినేషన్లు దాఖలు చేయడానికి తరలివచ్చారు. మున్సిపల్ పరిధిలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఉదయం నుంచే రద్దీ కనిపించింది. అభ్యర్థులు ర్యాలీల రూపంలో నామినేషన్ కేంద్రాలకు చేరుకోవడంతో వాతావరణం ఉత్సాహంగా మారింది. నామినేషన్ దాఖలుకు వచ్చిన అభ్యర్థులతో పాటు కార్యకర్తలు నినాదాలు చేస్తూ తమ పార్టీ బలాన్ని ప్రదర్శించారు. భారీ సంఖ్యలో జనాలు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నామినేషన్ల చివరి రోజున ఏర్పడిన ఈ రద్దీతో మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. వివిధ పార్టీల అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఎన్నికలు హోరాహోరీగా జరిగే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## రెండున్నర దశాబ్దాలుగా ఆదివాసీల అవస్థలు


- సమస్యల వలయంలో రాయనిపేట
- సర్పంచ్ సారు జర నజర్ పెట్టండి




**అశ్వాపురం, విశాలభారతి:** అది ఒక గొత్తి కోయ గిరిజన గ్రామం. గత రెండున్నర దశాబ్దాల క్రితం పొరుగు రాష్ట్రం చత్తీషఘడ్ నుంచి బతుకు తెరువు కోసం పొట్ట చేత పట్టుకొని వచ్చిన అమాయక గిరిజనులు. అరకొర నివాసాలు ఏర్పరచుకొని జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ గ్రామానికి కనీస మౌలిక వస్తువుల కల్పనలో అధికారులు చొరవ చూపకపోవడంతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిందని ఇక్కడ వారు వాపోతున్నారు. అశ్వాపురం మండలంలోని కళ్యాణపురం గ్రామపంచాయతీలో గల రైల్వే స్టేషన్ కు సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న గొత్తి కోయ గిరిజన గ్రామం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. ఆ గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు లేదు. పెంకులతో ఏర్పరచుకున్న నివాసాల వద్ద విద్యుత్ సౌకర్యం అంతకన్నా లేదు. ఇంకా ఈ గ్రామంలో బుడ్డి దీపాలతోనే కాలం వెళ్లదీస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఇక తాగునీటి సమస్య చెప్పాల్సిన పనిలేదని బోరు పనిచేయకపోతే రెండు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఇక్కడ గిరిజనులు చెబున్నారు. రవాణా సౌకర్యాలకు రహదారి సక్రమంగా లేకపోవడంతో గర్భిణీలు, చిన్నారులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందని స్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి కనీసం మౌలిక వత్తులు కల్పన చేపట్టాలని సంబంధిత శాఖ జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులకు అనేక మార్లు అర్జీలు పెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఇక్కడ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇటీవల నూతనంగా గెలిచిన సర్పంచ్ అయిన తమ గ్రామంలోని ప్రజలు పడుతున్న వెతలను గుర్తించి తాగునీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యాలతో పాటు పక్కా నివాసాల ఏర్పాటుకు పూనుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

- 42వ డివిజన్ బీఎస్పీ అభ్యర్థిగా కడియాల శ్రీకాంత్ నామినేషన్



**పాల్వంచ, విశాలభారతి:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నట్లు 42వ డివిజన్ బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) అభ్యర్థి కడియాల శ్రీకాంత్ స్పష్టం చేశారు. నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు ఆయన నామినేషన్ పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. తనకు ప్రజాసేవపై స్పష్టమైన అవగాహన, అనుభవం ఉందని, ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని వికలాంగుల కాలనీ, జయమ్మ కాలనీ, శివనగర్ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.శ్రీకాంత్ తండ్రి కడియాల సాంబశివరావు నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. మాజీ మంత్రి, భద్రాద్రి కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వనమా వెంకటేశ్వరరావుతో సమకాలికుడిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష సేవలందించారు. మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల ప్రజలకు సాంబశివరావు సుపరిచితుడిగా గుర్తింపు పొందారు.గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ మిత్రపక్షంగా సీపీఐకి సీట్లు కేటాయించిన నేపథ్యంలో కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం సాంబశివరావు కుటుంబం క్రియాశీలకంగా పనిచేసింది. పేదల అభ్యున్నతి, సామాజిక సేవలే లక్ష్యంగా సాంబశివరావు కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా ప్రజల మధ్య నిలిచి సేవలందిస్తూ వస్తోంది.అయితే మిత్రపక్షాల పొత్తుల్లో భాగంగా 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీకి కేటాయించడంతో శ్రీకాంత్‌కు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ అభ్యర్థన మేరకు బహుజన సమాజ్ పార్టీ ఆయనను ఆహ్వానించి అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో శుక్రవారం 42వ డివిజన్ నుంచి బీఎస్పీ అభ్యర్థిగా కడియాల శ్రీకాంత్ నామినేషన్ దాఖలు చేశారు.ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధించి, 42వ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతానని శ్రీకాంత్ ధీమా వ్యక్తం చేశారు.

## లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి కృషి

**చౌటుప్పల్, విశాలభారతి:**

లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సర్పంచ్ సురుగు గౌరీశ్రీనివాస్ గౌడ్ అన్నారు.చౌటుప్పల్ మండలం నాగారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 100కెవి ట్రాన్స్ ఫార్మర్ ను శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ లోవోల్టేజి సమస్యతో గ్రామంలో కొన్ని ఇళ్ళలో ఫ్యాన్లు తిరగడం లేదని ఏఈ దృష్టికి తీసుకు వెళ్ళానన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పల్లెబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని సందర్శించారన్నారు. వెంటనే స్పందించి, లోవోల్టేజి సమస్య పరిష్కారానికి నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా రోడ్డు మధ్యలో ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి, రోడ్డు అంచున సిమెంటు స్తంభాలను నాటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనూప్ రెడ్డి,శ్రీ ఆది మహావిష్ణువు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి,పన్నాల రాజిరెడ్డి,బొమ్మ మైసయ్య,లైన్ మెన్ సూర్యనారాయణ,అసిస్టెంట్ లైన్ మెన్ కిషోర్ కుమార్,వార్డు సభ్యులు,ఊదరి రమేష్,దోనూరి కిరణ్,బొమ్మ అమరావతి,పాక రాము,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శివలింగ ప్రతిష్ఠాపన ద్వితీయ వార్షిక మహోత్సవాలు

- మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు
- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ పిలుపు



**మర్పల్లి, విశాలభారతి:** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ మంగళా శక్తి పీఠము – వెంకటగిరి లో శివలింగ ప్రతిష్ఠాపన ద్వితీయ వార్షిక మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.శ్రీశ్రీశ్రీ మహా యోగిని మాణికేశ్వరి మాత అనుగ్రహంతో, స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సర మాఘ శుద్ధ ద్వాదశి శుక్రవారం జనవరి 30, 2026 నుంచి ఫిబ్రవరి 1, 2026 వరకు మూడు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరగనున్నాయి.జనవరి 30, శుక్రవారం ఉదయం 6.30 గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 గంటలకు ధ్వజారోహణం, అనంతరం గణపతి, నవగ్రహ, రుద్ర హోమాలు జరగనున్నాయి. మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదంతో పాటు అన్నప్రసాద వితరణ చేపడతారు.జనవరి 31, శనివారం ఉదయం 6.30 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం అనంతరం ఉదయం 10.30 గంటల నుంచి శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ జరుగుతాయి.ఫిబ్రవరి 1, ఆదివారం ఉదయం 6.30 గంటలకు రుద్రాభిషేకం, ఉదయం 10 గంటల నుంచి ఛండీ హోమం, మధ్యాహ్నం 1 గంటలకు పూర్ణాహుతి, మహా మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాదం, అన్నప్రసాద వితరణతో మహోత్సవాలు ముగియనున్నాయి. ఈ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని శ్రీ పూజ్య స్వామిజీ అష్టతీర్థ స్వామి, గ్రామ ప్రజలు మరియు భక్త బృందం కోరారు. అందరూ ఆహ్వానితులే అని తెలిపారు.

## మొగిలిగుండ్లలో తీరిన దాహార్తి

- ప్రజల తాగునీటి కష్టాలకు పరిష్కారం
- -సర్పంచ్ చొరవపై గ్రామస్థుల హర్షం



**మర్పల్లి, విశాలభారతి:** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని మొగిలిగుండ్ల గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారించేందుకు సర్పంచ్ మాలి పటేల్ రాచన్న ప్రత్యేక చొరవ చూపారు. గ్రామంలోని కొన్ని వార్డుల్లో నీటి సరఫరా తక్కువగా ఉండటంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సొంత నిధులతో గ్రామ సమీపం లోని బోరు నుండి నీటి సరఫరా ట్యాంక్ కు పైపులతో అనుసంధానం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాలి పటేల్ రాచన్న మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించడమే తన ప్రథమ ప్రాధాన్యతని పేర్కొన్నారు. ఎండాకాలం సమీపిస్తున్న తరుణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యగా ఈ బోరు నుండి పైప్ లైన్ వేయించడం జరిగిందని, ప్రతి ఇంటికీ నీరు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన సర్పంచ్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నర్సింలు,పంచాయతీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వలిగొండ మార్కెట్ కార్యదర్శికి ఘన వీడ్కోలు

- సన్మానించిన చైర్మన్ భీమ్లా నాయక్




**వలిగొండ, విశాలభారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వలిగొండ వ్యవసాయ మార్కెట్‌లో గ్రేడ్-2 కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీమతి సి. వెంకటలక్ష్మి గారికి ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్లా నాయక్ అధ్యక్షత వహించగా, వలిగొండ గ్రామ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి, వైస్ చైర్మన్ సిరిగి రెడ్డి మల్లారెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, డైరెక్టర్లు గుండు దానయ్య, పెద్ద గోని వెంకటేశం, జూకంటి శివమ్మ, రాచమల్ల తిరుపతయ్య, బి. మధుబాబు, కె. ఉమామహేశ్వరి, కె. రవీందర్ రెడ్డి, ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా కబీర్ కౌశల్ జన్మదిన వేడుకలు




**శేరిలింగంపల్లి, విశాలభారతి:** కబీర్ కౌశల్ జన్మదిన వేడుకలను శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కబీర్ కౌశల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కబీర్ కౌశల్ దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కబీర్ కౌశల్ వ్యక్తిత్వం అందరినీ కలుపుకొని ముందుకు నడిపించే విధంగా ఉందని, సమాజంలో మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ గౌడ్, కాసాని శ్రీధర్ ముదిరాజ్, నరేష్, నర్సింగ్, నవీన్ రెడ్డి, సుధాకర్, సురేష్ గౌడ్, చంద్రయ్య, రాము, శీను, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, రాంబాబు, గుండె రాజు ముదిరాజు, మల్లేష్, చందు తదితరులు పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహంగా నిర్వహించారు.వేడుకల ముగింపులో నిర్వాహకులు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు స్నేహబంధాలను మరింత బలపరుస్తాయని తెలిపారు.




# టాలీవుడ్‌లోకి రవీనా టాండన్ కూతురి ఎంట్రీ

ఆర్ఎక్స్ 100, మంగళవారం వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి దర్శకత్వంలో వైజయంతి ఫిల్మ్స్ సమర్పణలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ సినిమాతో సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా వెండితెరకు పరిచయమవుతుండటం విశేషం. తాజాగా ఈ మూవీ నుంచి కథానాయికను పరిచయం చేశారు మేకర్స్. ఈ సినిమాతో బాలీవుడ్ స్టార్ రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ () టాలీవుడ్‌కు కథానాయికగా పరిచయమవుతోంది. ఈ లవ్ అండ్ యాక్షన్ డ్రామాలో ఆమె 'మంగ' అనే పవర్‌ఫుల్ మరియు ఎలిగెంట్ పాత్రలో నటిస్తుండగా, దీనికి సంబంధించిన ఆమె ఫస్ట్ లుక్ ప్రస్తుతం సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. "కోటి మంది దేవతలు నా పక్కనుండి వెళ్తున్నా.. నేను మాత్రం నిన్నే చూస్తూ ఉంటా" అంటూ హీరో శ్రీను ఆరాధించే తీరును బట్టి, కథలో ఆమె పాత్ర ఎంతటి ప్రాధాన్యత కలిగి ఉంటుందో అర్థమవుతోంది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌ను అశ్విని దత్ సమర్పణలో వైజయంతి ఫిల్మ్స్, స్వప్న సినిమా మరియు చందమామ కథలు బ్యానర్లపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన జయకృష్ణ ఫస్ట్ లుక్ మరియు టీజర్‌కు అద్భుతమైన స్పందన లభించగా, ఇప్పుడు రాషా థడానీ ఎథ్నిక్ లుక్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Madarapu Ashok. RNI No APTEL/2010/32877.